


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 226 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 24 డిసెంబర్ 2025 | వెల : 4/-


# మత్తులో యువతరం

- కుటుంబాలను రోడ్డున పడేస్తున్న గంజాయి
- 'మత్తు'లో జోగుతున్న యువత
- బాధితుల్లో 20 నుంచి 25 మధ్య గల వయసు వారే ఎక్కువ
- చాక్లెట్ల పేరుతో జరుగుతున్న విక్రయం
- పిల్లలకు ఇలాంటి విషయాలపై అవగాహన లేకపోవడమే కారణం
- దాందాకు చెక్ పెట్టేందుకు సరికొత్త ఏఐ టూల్స్



హైదరాబాద్

ఈ తరం యువత చాలా త్వరగా చెడు అలవాట్లకు బానిసవుతోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించకపోవడమే ఇందుకు కారణం. క్షేత్రస్థాయిలో సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో దీని ప్రభావం వారి కుటుంబాలపై పడుతోంది. ముఖ్యంగా 20 నుంచి 25 మధ్య ఉన్న వయసు వారు గంజాయి తరలిస్తూ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. దీన్ని పీలుస్తూ, విక్రయిస్తూ ఆ మత్తులో తూగుతున్నారు. నిత్యావసర సరకులు, ఇతర వస్తువుల పేరుతో దందా సాగిస్తున్నారు. ఒక్క ఏడాదిలోనే 85 కిలోల ఎండు గంజాయి : ఇటీవల ఒక్క పరిగి ప్రాంతంలోనే మూడు కేసులు నమోదయ్యాయి. ఐదుగురి నుంచి 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లావ్యాప్తంగా ఈ ఒక్క ఏడాదిలోనే 85 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు చెప్పారు. అందులో 23 మందిపై - మిగతా3లో



## చైనా, పాక్‌ల నుంచి ముప్పు.. భారత్ సిద్ధంగా ఉండాలి

- ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయి
- మన ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారు
- ఆ దేశాల నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి
- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్




## సీఎం చిట్‌చాట్‌ల పేరుతో దాక్కోవద్దు

- ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు
- ప్రజలకు ఉపయోగపడే పనులు రేవంత్ చేయడం లేదన్న కేటీఆర్
- మీడియాకు లీకులిస్తూ ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శ
- సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపాటు

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. నల్గొండ జిల్లాలో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి - మిగతా3లో



## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

- అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6
- శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం
- రేపు ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్

## ఇండోపాక్ న్యూక్లియర్ వార్ ఆపాను

- లక్షల సంఖ్యలో ప్రజల జీవితాలను కాపాడారు
- మీకు తెలుసు కదా 8 విమానాలను కూల్చేశారు
- ఆ యుద్ధం మళ్లీ ఉగ్రంగా మారే సమయంలో, ప్రెసిడెంట్ ట్రంప్ కోటి మంది ప్రాణాలను కాపాడారు
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



# ఉద్యోగుల సమస్యలపై స్పెషల్ ఫోకస్


- సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని నిర్ణయం
- జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఈ ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలి
- గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయి



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హెచ్‌వోడీలు వెరిఫై చేయాలని సూచించారు - మిగతా3లో

# తగ్గుతున్న నిఘా పెరుగుతున్న కేసులు



- పాత నేరస్థులపై పోలీస్ శాఖ నిర్లక్ష్యం
- జైళ్ల నుంచి విడుదలయ్యాక నిఘా కరవు
- 'సర్వే సమాచారం' నిష్ప్రయోజనంగా మారిందనే విమర్శలు
- నేరస్థులను గుర్తించేందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించని పోలీస్ శాఖ

హైదరాబాద్

రాష్ట్రంలో పాత నేరస్థులు మళ్లీ కేసుల్లో ఇరుక్కుంటున్న కేసులు ఎక్కువైపోతున్నాయి. ఈ క్రమంలో పాత నేరస్థుల మనస్తత్వం తెలిసిన పోలీసులు చెప్పిన మాటలివి. 'తెలిసో తెలియకో చేసిన నేరంలో ఒకసారి జైలుకు వెళ్లి వచ్చినప్పుడే నేరస్థుడిలో మార్పు అనేది కనిపించాలి. కానీ రెండోసారి కూడా నేరానికి పాల్పడి కటకటాల పాలైతే మాత్రం అతడు అంత సులువుగా మారేందుకు అవకాశం ఉండదు.' అందుకే పాత నేరస్థులపై తరచూ నిఘా ఉంచాలని సీనియర్ పోలీసులు చెబుతూ ఉంటారు. ఇందుకు జైళ్ల నుంచి విడుదలైన వారి కదలికలపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసులు ఓ కన్నేయాల్సి ఉంటుంది. అయితే గతంలో జైళ్ల నుంచి విడుదలయ్యే నేరస్థులపై నిఘా ఉంచేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించే ఆనవాయితీ అంటూ ఉండేది. కానీ, తాజా పరిణామాలు చూస్తుంటే పాత నేరస్థుల విషయంలో పోలీసు శాఖ నిర్లక్ష్యం వహిస్తోందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి 2018 జనవరిలోనే తెలంగాణ వ్యాప్తంగా పాత నేరస్థులను నియంత్రించే విషయంలో పోలీస్‌శాఖ ఓ ప్రణాళికను రూపొందించింది. పోలీసుశాఖ సకల నేరస్థుల సమగ్ర సర్వే పేరిట కీలక సమాచారాన్ని సేకరించింది. అప్పట్లో హైదరాబాద్‌లో - మిగతా3లో

## ఆశ్చర్యపరిచే నిర్ణయాలు!

- యువ నాయకత్వంపై మోదీ సర్కారు ఫోకస్
- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడంతో కమలనాథులు ఫుల్ జోష్‌లో ఉన్నారు
- పశ్చిమ బెంగాల్ ఎన్నిల్లోనూ ఇదే జోరు చూపించాలన్న పట్టుదలతో ఉన్నారు
- కేంద్ర కేబినెట్‌లో యువ నేతలకు మరిన్ని కొలువులు కట్టబెట్టడానికి కసరత్తు
- మోదీ 3.ఓ కేబినెట్‌లో యువతరానికి త్వరలో తగిన ప్రాధాన్యం దక్కబోతోంది



# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**డివిజన్‌లో సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తా..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ఎజెండా అని,వాటి పరిష్కారానికి ఎంత దూరమైనా వెళ్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్‌లో ఇప్పటికే అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని,మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రధానంగా బస్తీవాసులు ఎదుర్కొంటున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను,అదే విధంగా దెబ్బతిన్న సీసీ రోడ్డులను,ఇతర సమస్యలపై ఆయన జలమండలి,మున్సిపల్ అధికారులు,పార్టీ నాయకులు,బస్తీవాసులతో కలసి పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.చిన్న సమస్యలు,మ్యాన్ హెూల్స్ కవర్,గని ప్యాచ్ వర్క్ పనులను ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గోదా పాండు యాదవ్,రావుల భాస్కర్,రమేష్ రెడ్డి గోపాల్ నాయక్,మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్ బబ్లూ,మధుసూదన్ రెడ్డి కుర్మయ్య భాస్కర్ శ్రీరాములు,కిషన్ నాయక్,సురేష్,మధు,శంకర్ రెడ్డి,జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ హరీష్ జలమండలి సూపర్ వైజర్ లోక్ నాథ్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ శేఖర్,జవాన్ ప్రకాష్,బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నర్సింహ్మారావు యువతకు ఆదర్శనీయుడు




**పీవీ వర్ధంతిలో మైలార్ దేవ్ పల్లి డివిజన్**

**బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)**మాజీ ప్రధానమంత్రి,భారతరత్న పీవీ నర్సింహ్మారావు నేటి యువతకు ఆదర్శమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మంగళవారం పీవీ నర్సింహ్మారావు వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్.వెంకటేష్ నర్సింహ్మారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పీవీ నర్సింహ్మారావు తెలంగాణ ముద్దు బిడ్డ,బహుభాషా వేత్త అని కొనియాడారు.జ్ఞాన గని,మౌన ముని సాహిత్య రస ధుని,తెలంగాణ ఆత్మగౌరవ ఠీవి ఆర్థిక సంస్కరణల పితామహుడు,జాతి స్వాలంబన చేతనావర్తనుడు దేశ రాజకీయాలలో వామనుడు విప్లవ సంస్కరణల స్థాపకుడు స్థిత ప్రజ్ఞుడు అని వివరించారు.అదేవిధంగా ఆధునిక భారతానికి దిశానిర్దేశం చేసిన దార్శనికుడు సంక్షోభంలో సాహసోపేత నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన ఆర్థిక సంస్కరణల పితామహుడని వ్యాఖ్యానించారు.పరిపాలనలో ఆయనో పాఠం నాయకత్వంలో నిదర్శనం,బహుముఖ ప్రజ్ఞాశాలి తెలంగాణ ముద్దు బిడ్డ,భారతరత్న అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎడ్లకాడి సూర్యం,కొంపల్లి జగదీష్ బాలరాజ్ యాదవ్,ఆర్ కుమార్ వెంకటరమణ ఈశ్వర్, సునీల్,వెంకటేష్,లక్ష్మణ్,సింహాద్రి,నవీన్,పోతురాజు రమేష్,సింహాచలం నరేష్,సరిత మహేష్ ప్రసన్న,పద్మ,పుష్ప,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్23 (సూర్య రేఖ) :** జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంతరెడ్డి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వం '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియని జలపాతాలు,పురాతన దేవాలయాలు,ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి,వన్యప్రాణులు,కళా - సంస్కృతి వారసత్వం జలాశయాలు,వంటకాలు,గ్రామీణ జీవనం రిసార్ట్స్,ఆధ్యాత్మిక ప్రాంతాలు సాహస పర్యటనలు వంటి అంశాలపై ఫోటోలు వీడియోలు పంపవచ్చని తెలిపారు.ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు గరిష్టంగా 50 సెకన్ల నిడివి గల వీడియో,ఆ ప్రదేశానికి రవాణా,బస,బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్ / సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు.ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా రూ.50 వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా రూ.30 వేల రూపాయలు,తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని,10 మందికి హరిత హెూటల్స్ లో 2 రోజులు/ 1 రాత్రి ఉచిత వసతి కన్సోలేషన్ బహుమతులుగా అందజేస్తారని తెలిపారు.ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలు పంపించాలని,విజేతలను సంక్రాంతి కైట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**మెదక్,డిసెంబర్23(సూర్యరేఖ)** క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాపుల కొరకు ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను ఆయన గుర్తు చేశారు. పరలోక రక్షకుడైన ఏసుక్రీస్తు పాపుల కొరకు సిలువకు వేలాడి కొరడా దెబ్బలు తిని మొలలతో సిలువకు ఏసుక్రీస్తును వేలాడ తీస్తారని,పక్కలో బల్లపు పోటు,పాపుల కొరకు ప్రాణాలు అర్పించిన ఏసుక్రీస్తు తిరిగి మూడవ దినమున ఉదయిస్తాడు. మానవాళి పాపాలు తొలగించేందుకు కన్యక గర్భమున పశువుల పాకలో జన్మించాడని అన్నారు. సమస్త ప్రాణులపై అంతులేని ప్రేమను చూపి కరుణామయుడు అయ్యాడని పేర్కొన్నారు.ఆయన మార్గంలో క్రిస్టియన్లు నడవడంతో పాటు,తోటి ప్రజలకు కరుణ పంచాలన్నారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్,సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శమన్నారు.క్రైస్తవులు ఉదయాన్నే ఐదు గంటలకు లేచి ఊరిలో గల్లి గల్లికి తిరుగుతూ సంతోషంగా పాటలు పాలుకుంటూ తూర్పుదిక్కు చుక్క పుట్టే మేరమ్మ చుక్కా నువ్వు చూసి మేము వచ్చినాము అని పాటలు పాడుకుంటూ క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు.

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ఆగ్రహం

**ఖమ్మం :** అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు.తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం రూ.12,500 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని భట్టివిక్రమార్క తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు తోలు తీస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారని, తాము వారిలా మాట్లాడలేమని పేర్కొన్నారు. అలా మాట్లాడే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని భట్టివిక్రమార్క అన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్.. డిసెంబర్ 31 వరకే ఛాన్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలకు మొత్తం 9,79,506 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఈ మేరకు ఇప్పటి వరకు పరీక్ష ఫీజులు చెల్లించినట్లు పేర్కొంది. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇప్పటికే వరకు ఫీజు చెల్లించకపోతే.. అటువంటి వారికి మరో అవకాశం ఇస్తూ బోర్డు తాజాగా కీలక ప్రకటన జారీ చేసింది. రూ.2 వేల ఆలస్య రుసుంతో డిసెంబరు 31వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగిస్తున్నట్లు ఇంటర్‌బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది.తాజా ప్రకటన మేరకు డిసెంబర్ 31వ తేదీ వరకు విద్యార్థులు ఆయా జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపల్‌లకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. కాగా ఈ ఏడాది అక్టోబరులో పరీక్షల ఫీజు షెడ్యూల్ ప్రకటించగా.. ఇందులో ఇచ్చిన వివరాల ప్రకారం ఆలస్య రుసుం గడువు డిసెంబరు 15వ తేదీతో ముగిసింది. ఈ క్రమంలో ఈ నెలాఖరు వరకు పరీక్ష ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరగనుండగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18వ తేదీ నిర్వహించనున్నారుఐబీపీఎస్ ఆర్ఆర్బీ చీఎం స్కేల్ ఎ 2025 మెయిన్స్ పరీక్ష మరో ఐదు రోజుల్లో జరగనుంది. ఈ క్రమంలో ఆర్ఆర్బీ అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. డిసెంబర్ 28న జరగనున్న మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ రిజిస్ట్రేషన్ లేదా రోల్ నంబర్, పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద రూరల్ బ్యాంకుల్లో మొత్తం 13,217 పోస్టులను భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ఇందులో 3, 907 స్కేల్ ఎ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు ఉన్నాయి. మెయిన్స్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూకి పిలుస్తారు.

## కరీంనగర్ పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ :** నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ.రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్బిఐ, ఆధ్వర్యంలో మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలు నందు ఈ-బిఏటి ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్, కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు.ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు.?సైబర్ మోసాలు: ఇటీవల సంచలనం సృష్టిస్తున్న డిజిటల్ అరెస్ట్, లాటరీ స్కామ్‌లు మరియు అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరుగుతున్న నేరాలు.సురక్షిత లావాదేవీలు: యూపీఐ, ఎన్ఇఎఫ్ టి,ఆర్ టి జిఎస్ మరియు ఎల్ ఎంపిఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.?నకిలీ నోట్ల గుర్తింపు: అసలు నోట్లకు, నకిలీ నోట్లకు ఫేక్ కరెన్సీ, మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు.?ఫిర్యాదుల విధానం: డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా పొందాలి అనే విషయాలను వివరించారు.?నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్, వెంకటరమణ, ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధాపూర్‌లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం వేడుకలు

**పాల్గొన్న నార్మ్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ రామసుబ్రమణియన్**





**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)** ఐసీఏఆర్ జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నార్మ్)వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్మ్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ రామసుబ్రమణియన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయం ఒక పవిత్రమైన వృత్తి అని రైతులందరూ ప్రాణప్రధాతలే అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నార్మ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్.వెంకట కుమార్, డాక్టర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. రైతుల ఐక్యత,మార్కెట్ అనుసంధానం విలువ జోడింపు ద్వారా వ్యవసాయ రంగాన్ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓలు)కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తూ రైతులను శక్తివంతులను చేయడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని వారు తెలిపారు. రైతుల సంక్షేమమే దేశఅభివృద్ధికి మూలమని వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో విశేషంగా కొనసాగుతున్న రైతులను గుర్తించి సన్మానించారు. ముఖ్యంగా కూరగాయలు,వరి సాగులో ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులు ఎశమోని అంజయ్య గుండెమోని కృష్ణయ్య,ఎండీ షరీఫ్,యాచారం అంజిరెడ్డి,ఎశమోని బాలరాజు గుండెమోని పర్వతాలులను ఘనంగా సత్కరించారు. అలాగే రైతుల ఆదాయం పెంపుదల పోషక భద్రత లక్ష్యంగా ఇన్సులిన్ మల్టీవిటమిన్ రేడియా మొక్కలను రైతులకు పంపిణీ చేసి వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్మ్ సంస్థకు చెందిన అనీజ గుత్తికొండ రవి,సావిత్రి మురళి శ్రీనివాసరావు మురహరి నారాయణ కళ్యాణి రజిత,కుమారి స్నేహిత,గ్రామ సర్పంచ్ బాసు నాయక్,ఉప సర్పంచ్ యాదయ్య కార్యదర్శి ఖాజా బేగం తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికలో వసతుల కల్పనకు సహకరించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన సౌజన్య,స్వాతి





**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ స్మశానవాటికలో వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,సమస్యకు పరిష్కారం చూపాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించి,వసతుల ఏర్పాటుకు సహకరించారని సౌజన్య,స్వాతి,లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు స్మశానవాటికను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని గత ఐదు నెలల క్రితం ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన శ్రీకాంత్,బాలసుబ్రమణ్యం,లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వినతి పత్రం ఇవ్వడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, స్మశాన వాటికలో బోరుతోపాటు పలు సదుపాయాలు కలిగించాలని వినతి పత్రం అందజేసినట్లు వివరించారు. ఉదయం నుండి పలు అభివృద్ధి ప్రారంభం కావడంతో స్మశాన వాటికలో బోర్ వేస్తున్న సమయంలో పరిశీలించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిధులు వృధా కాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. వసతుల కల్పనకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం

- రెండేళ్ళలో ప్రభుత్వం చేసింది శూన్యం
- పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదు
- జర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు ?
- అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడక
- జీవోను వెంటనే సవరించాలి
- కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



**హైదరాబాద్,డిసెంబర్23(సూర్య రేఖ) :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు. అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని,మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న,మధ్య తరహా పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని,లేదంటే పూర్తిగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చ రెండేండ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని,కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో రెండేళ్లుగా జర్నలిస్టులను అయోమయానికి గురిచేశారని కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని,ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని,సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ..పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీం,మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలు మరింత చితికిపోతున్నాయని,అడ్వర్టయిజ్మెంట్లు లేక, రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయడం వల్ల ఆగమేఘాల మీద అక్రెడిటేషన్ల జీవో జారీ చేసిందని,మిగతా సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రపంచ మానవాళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు**
**ప్రిన్సిపాల్ ఎం రమేష్**



**మందమర్రి,డిసెంబర్23(సూర్య రేఖ) :** పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన వేడుకలో విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ కేకే కట్ చేసి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ..ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ మానవళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు శత్రువుని ప్రేమించాలని ఏ పరిష్కారమైన శాంతితోనే పరిష్కారం కనబడుతుందని,అన్ని మతాలను గౌరవించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు వివిధ క్రిస్మస్ పండుగ వేషాధారణలతో అలరించి,క్రిస్మస్ పాటలపై నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి,ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్‌లు నూకల సునీత, తిరుమల ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు హెప్సిబా,సునీతా,మంగ దేవి లావణ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఏఆర్ లో ఘనంగా రైతు దినోత్సవం





**రాజేంద్రనగర్,డిసెంబర్23 (సూర్య రేఖ) :** స్వచ్ఛత పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రైతు దినోత్సవాన్ని రాజేంద్రనగర్ సర్కిల్లోని ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.జయ కుమార్,డాక్టర్ లక్ష్మి ప్రసన్న,డాక్టర్ ఆర్ఎం. సుందరం,డాక్టర్ వి.చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోరిక మేరకు రాజేంద్రనగర్ డివిజన్‌లో శివరాంపల్లిని కలపడం జరిగింది

**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్ డైరీఫామ్,బుద్వేల్,రాజేంద్రనగర్,హనుమాన్ నగర్ ప్రేమావతి పేట్ భవానికాలనీ,గగన్ పహాడ్, శివరాంపల్లిలను కలుపుకొని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. హైదర్ గూడ డివిజన్ లో సర్కిల్ పరిధిలోని116పిల్లర్ నుండి216 డైరీఫార్మ్,చౌరస్తా వరకు గోల్డ్ హైట్స్ హ్యాపీహోమ్స్,సన్రైస్ హోమ్స్,ప్రితం ఎన్క్లేవ్,ఉప్పరపల్లి ఎర్రబోడ నలందానగర్,వెంకటేశ్వరకాలనీ,చైతన్య విలాస్ సిరిమల్లేనగర్ ఎంబీఎన్ ఫోర్డ్ మూసీనది వరకు హైదర్ గూడ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శివరాంపల్లిని రాజేంద్రనగర్ డివిజన్‌లో కలపడం జరిగిందని,శివరాంపల్లి నుంచి ఎక్కువగా అభ్యంతరాలు రావడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## నూతన సీఐ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన్ గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను మంగళవారం భవానికాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సుదర్శన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

-నారాయణపేట జిల్లాఎస్పీ"డాక్టర్" వినీత్

**నారాయణపేట,డిసెంబర్23(సూర్య రేఖ) :** నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ కేంద్రానికి ఈ నెల 24 తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో ఏ చిన్న లోటు పాట్లు లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. కోస్గిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి జిల్లా వికారాబాద్ సంగారెడ్డి సూర్యాపేట,నల్గొండ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు,సిబ్బందికి మొత్తం 800 మంది పోలీసులతో అందులో అదనపు ఎస్పీలు 02, డీఎస్పీలు 06,సిఐలు 19,ఎస్సైలు 43,ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్స్ లు 93 కానిస్టేబుల్స్,మహిళా పోలీసులు హోమ్ గార్డ్స్,600 మంది 02 టిఎస్ ఎస్పి ప్లాటున్స్ పోలీసు అధికారులు సిబ్బందితో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బందోబస్తును మొత్తం 10 సెక్టార్లుగా విభజించి ఆయా సెక్టార్లకు అదనపు ఎస్పీలు డీఎస్పీలు ఇన్‌చార్జీలుగా నియమించామని భద్రతపై నిశితంగా,సమన్వయంతో పని చేయాలని సీనియర్ అధికారులను బాధ్యతల్లో ఉంచినట్లు పేర్కొన్నారు.ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని హెలిపాడ్ నుంచి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కు వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు,రోఫ్ పార్టీలు,పెట్రోలింగ్ టీములు,ట్రాఫిక్ డైవర్షన్ రూఫ్ టఫ్ సెంట్రి లు,బాంబ్ స్క్వా డ్,డాగ్ స్క్వాడ్ టీములు,పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేశామని ఎవరికి ఎక్కడ డ్యూటీలు వేస్తేఅక్కడ




అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు నివేదించాలని ఎస్పీ అన్నారు. పోలీసులకు మంచి నీళ్ళ,బోజన సదుపాయాలు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని,బయటి నుండి వచ్చిన పోలీసులకు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినదని ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పక్కాగా అప్రమత్తంగా నిర్వర్తించాలని సూచించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,భద్రతా లోపం లేకుండా రూట్ మానిటరింగ్ అధికారులు చూసుకోవాలని ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎండీ రియాజ్,డీఎస్పీ ఎన్.లింగయ్య మహేష్ సీఐలు,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి సమాధి,పేదల హక్కులపై కేంద్రం కత్తి

కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్




**దామరగిద్ద,డిసెంబర్23(సూర్య రేఖ) :** మాహత్మ గాంధీ ఉపాధికి సమాధి,పేదల హక్కులపై కేంద్రం కత్తి నూరుతుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ వ్యాఖ్యానించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్,భగత్ సింగ్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు విషయాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీని చంపినోళ్లు మహత్మ గాంధీ పేరును ఎలా సహిస్తారని,మహత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మహత్మాగాంధీ పేరును తొలగించే కుట్ర పన్నుతున్నారని అన్నారు.వంద రోజుల కల్పిస్తామని చెప్పిన ఇప్పటికీ వందరోజుల పని దినాలు అమలు కాలేదని,నేడు కేటాయింపులు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతితో చేయాలని ఆదేశాలు ఇచ్చారని,ఈ పనికి పోయినోళ్లకు కూలి రాకుంటే కూడా ధర్నాలు చేస్తే అరెస్టు చేస్తారని నిబంధన పెట్టారన్నారు. పార్లమెంట్లో తెచ్చిన ఈ నల్ల చట్టాన్ని నిరసిస్తూ ప్రజలు ప్రజాస్వామ్యవాదులు,తీవ్రంగా ఖండిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం దీని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన చేయబడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో (ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాములు,జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మాలగ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

సింగరేణి ఏరియా జిఎం రాధాకృష్ణా

**మందమర్రి,డిసెంబర్23(సూర్య రేఖ) :** ఏరియాలోని ఆర్కే 1 గని సమీపంలోని పాలవాగు ఒడ్డున 2026 జనవరి 28 నుండి 31 వరకు నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు సౌకర్యార్థం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధా కృష్ణ అధికారులకు సూచించారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై మంగళవారం జిఎం అధ్యక్షతన ఏరియాలోని అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించే సమ్మక సారలమ్మ జాతర ఏర్పాట్లలో తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి అధికారులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మూడు



రోజులపాటు జరగనున్న జాతరలో రావణ సౌకర్యం,వైద్యం పారిశుద్ధం భద్రత,విద్యుత్,నేటి సరఫరాలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివెల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్,ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లను ఎత్తివేయాలి

జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు

**మంచిర్యాల,డిసెంబర్23(సూర్య రేఖ) :** కేంద్ర ప్రభుత్వం 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు బీసీ హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో మంగళవారం సీసీ కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ..గత 40 సంవత్సరాలుగా ఎంతో మాకంత వాటాకై బీసీ ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ల దాటొద్దని తీర్పును బూచిగా చూపిస్తుందని రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం రిజర్వేషన్లు దాటరాదని ఎక్కడ లేదని,సుప్రీంకోర్టు జడ్జీలు నలుగురు కలిసి తీసుకున్న నిర్ణయం మాత్రమే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లతో 50శాతం సీలింగ్ దాటిందని,దానికి ఏ సీలింగ్ అడ్డురాదని



అన్నారు.రాజ్యాంగ సవరణ ద్వారా 10శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య శాఖపూడి భీమ్ సేన్,చంద్రగిరి చంద్రమౌళి,అంకం సతీష్,రామగిరి రాజన్న చారి,ధర్మాజీ మల్లేష్ చెలిమెల అంజయ్య,వేముల కిరణ్,చీరాల తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వెంకటాపూర్ సర్పంచ్ చేయూత

**మందమర్రి,డిసెంబర్23(సూర్యరేఖ):** అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ పరామర్శించి ఆర్థిక చేయుతనందించి బాధిత కుటుంబానికి బాసటగా నిలిచాడు. మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒంటెల విష్ణు (8) గత కొంతకాలంగా బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు.స్థానికులతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు.10 నెలల క్రితం మృతుని తండ్రి రాము అనారోగ్యంతో మృతి చెందగా,ప్రస్తుతం కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతిని తల్లి రేణుక విలపించిన తీరు పలువురిని కలచి వేసింది.పది నెలల వ్యవధిలోనే తండ్రి,కుమారుడు మృతి చెందడంతో బాధిత కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.కాగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు వేల్పుల మహేశ్వరి - సాగర్,మాసు సంతోష్,పూదరి ప్రశాంత్,కాసిపేట



అశోక్,బిఆర్ఎస్ నాయకులు గోనె సుగుణాకర్ రావు,పెద్ది మల్లేష్,సల్లూరి రాజయ్య,సెగ్గం దేవయ్య,వేముర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు తప్పనిసరి

జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య



**కొల్చారం,డిసెంబర్23(సూర్యరేఖ)** గొర్రెలు,మేకలకు నట్టల నివారణకు మందులను జీవాల పెంపకం దారులు తప్పనిసరిగా మందులు త్రాగించాలని మెదక్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య అన్నారు. మంగళవారం కొల్చారం ప్రాథమిక పశువైద్యశాల డాక్టర్ విరేశం అద్వర్యంలో తమ సిబ్బందితో కలిసి వారు గ్రామంలోని గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అధికారి వెంకటయ్య మాట్లాడుతూ...ఈ కార్యక్రమం ఈనెల 22నుండి డిసెంబర్31వరకు ఉంటుంది జిల్లా వ్యాప్తంగా 64320 గొర్రెలు,మేకలు ఉన్నాయని ఆయన అన్నారు.గొర్రెలు,మేకలకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నట్టల నివారణకు మందులు త్రాగించడం వలన జీవాలకు పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది,రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అధిక బరువు పెరుగుతాయని జీవాల పెంపకం దారులకు మంచి లాభాలు ఉంటాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కాగా ఈ కార్యమానికి విచ్చేసి గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్,ఉపసర్పంచ్ కోరంపల్లిరాణి గోపిలను జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య,కొల్చారం మండల పశువైద్యాధికారి డాక్టర్ విరేశం శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ చెన్నయ్య,సిబ్బంది మహిపల్,నాయకులు చింతల బాలరాజు కరొబార్,వడ్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.


## ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సతేంద్రకుమార్ కు రాష్ట్రీయ విజ్ఞాన్ అవార్డు




**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్ లోని ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌథియాకు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రతిష్టాత్మక రాష్ట్రీయ విజ్ఞాన్ అవార్డు లభించింది.హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ లో ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌథియాకు 23 డిసెంబర్ 2025న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఉత్సవ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాన్ని విజ్ఞాన్ యువ - శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డును ప్రదానం చేసింది.వరి బయోటెక్నాలజీలో ఆయన చేసిన అద్భుతమైన కృషికి డాక్టర్ మంగ్రౌథియాను సత్కరించారు.ఆయన భారతదేశంలో మొట్టమొదటి జన్యు-సవరణ చేయబడిన అధిక-దిగుబడినిచ్చే,వాతావరణ-స్థితిస్థాపక వరి శ్రేణి,'కమల'ను అభివృద్ధి చేశారు.కమల విడుదల భారతీయ వ్యవసాయ శాస్త్రంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది.పంట అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఖచ్చితమైన పెంపకం సాంకేతికతల సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అత్యాధునిక పరమాణు పరిశోధనను స్థిరమైన వ్యవసాయం కోసం ఆచరణాత్మక పరిష్కారాలలోకి అనువదించడానికి ఆయన కృషి గణనీయంగా దోహదపడింది.ఈ పురోగతి వాతావరణ-స్థిరమైన,అధిక దిగుబడినిచ్చే,రైతు-స్నేహపూర్వక వరి రకాలను అభివృద్ధి చేయడానికి కొత్త మార్గాలను తెరిచింది.శాస్త్రీయ సాధనకు అత్యున్నత జాతీయ గుర్తింపులలో ఒకటైన రాష్ట్రీయ విజ్ఞాన్ అవార్డు,సైన్స్,సమాజం,జాతీయ అభివృద్ధిపై పరివర్తనాత్మక ప్రభావాన్ని చూపిన పరిశోధకులను జరుపుకుంటుంది.

## డీసీఎం ఢీకొని హోంగార్డు మృతి..

**రాజేంద్రనగర్,డిసెంబర్23(సూర్యరేఖ)** విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న ట్రాఫిక్ హోమ్ గార్డ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు,అత్తాపూర్ పోలీస్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రవి తెలిపిన వివరాల ప్రకారం...హసన్ నగర్ కు చెందిన అబ్దుల్ సత్తార్ (48)టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్నాడు.



మంగళవారం రెండు గంటల సమయంలో విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై హసన్ నగర్ కు బయలుదేరాడు. పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే 191పిల్లర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ కు చెందిన డీసీఎం ఏపీ 39డబ్ల్యూకే 5175 రాజు అనే డ్రైవర్ గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు.ప్రతిరోజు అనంతపురం నుంచి సికింద్రాబాద్ బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ కు వెజిటేబుల్స్ సరఫరా చేస్తున్నాడు.తిరుగు ప్రయాణంలో డీసీఎం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హోంగార్డు అబ్దుల్ సత్తార్ ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అబ్దుల్ సత్తార్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న అత్తాపూర్ పోలీసులు శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి డీసీఎం డ్రైవర్ కిరణ్ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి




ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటరామాంజనేయులు

**ఖమ్మం,డిసెంబర్23(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాన్ని వెంటనే కల్పించేలా అధికారులు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అధికారులను కోరారు.కల్లూరు మున్సిపాలిటీ కార్మికుల సమస్యల గురించి ఏర్పాటుచేసిన సమావేశం ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత జీతాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సమయంలో విధులేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె నోటీసును ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె నోటీస్ పై స్పందించి రెండు నెలల జీతాలను విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్,అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పెండింగ్ లో ఉన్న ఐదు నెలల జీతాలను కూడా వీలైనంత త్వరగా విడుదల చేస్తే తాము సంతోషిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జీతాలతోపాటు పిఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కూడా వెంటనే కల్పించాలని ఆయన అధికారులను కోరారు.జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించేందుకు జరిగే పోరాటంలో కార్మికులు కలిసి రావాలన్నారు. ఏఐటియుసి నాయకత్వం ఇచ్చిన పిలుపులో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి,సయ్యద్ వజీర్ మియా,సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్,యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా, వేము చార్లెస్, మోదుగు సీతమ్మ,లక్కినేని ప్రవీణ్, అంజలి, కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడియా సభ్యులు జగదీష్,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25న జరుగు శ్రీఅయ్యప్పస్వామి 25వ మహా పడిపూజకు సంతోష్ గురుస్వామి ఆహ్వానం..



**నాంపల్లి,హైదరాబాద్, డిసెంబర్23(సూర్యరేఖ)** కార్వాన్,జైన మందిర్ సమీపంలో గల క్రాంతిభవన్ లో తమ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో సంతోష్ గురుస్వామి 25వ పడిపూజ స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం?ర పుష్య మాస శుద్ధ పంచమి 25వ తేది,గురువారం ఉ.11గం.ల నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా సంతోష్ గురుస్వామి మాట్లాడుతూ...శ్రీభవానీ శంకర్ పూజారి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి 25వ మహా పడిపూజా జరుపబడునని తెలిపారు.కావున అయ్యప్ప సాములు,అయ్యప్ప భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీఅయ్యప్పస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని సంతోష్ గురుస్వామి, కుటుంబ సభ్యులు ఆహ్వానించారు.

## కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,డీజీఎం,లను కలిసిన మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు"బస్తీబాట"కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ ప్రాంతంలో పలు బస్తీలలో మరియు కాలనీలలో వెలువడిన ప్రధాన సమస్యల పరిష్కారం కోసం మంగళవారం కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ లను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ బృందం కలిసి వినతిపత్రాలను అందజేశారు.మల్లాపూర్ ఎస్.వి.నగర్ ఫేజ్-3లోని భూగర్భ డ్రైనేజీ మరియు రోడ్డు పనులు,మల్లాపూర్ కేల్ రెడ్డినగర్ కాలనీ,భవానినగర్ కాలనీలలోని మంచినీటి సమస్య,ఓల్డ్ మల్లాపూర్ బాబా చికెన్ సెంటర్ ఎదురుగా ఉన్న బస్తీలో మంచినీటి సమస్య అన్నపూర్ణకాలనీ ఈస్ట్ స్ట్రీట్ నెం-3లోని భూగర్భ డ్రైనేజీ,రోడ్డు పనులు చట్నీ బౌల్ హోటల్ పక్కన ఉన్న అప్రోచ్ రోడ్డు,అన్నపూర్ణకాలనీలోని మంచినీటి సమస్య,భవానినగర్ కాలనీ కమాన్ ఎదురుగా ఇళ్లలోకి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్బంగా సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో అంచనాలు వేసి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వుండం శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్,సురేష్ గౌడ్,శ్రీనివాస్,ప్రవీణ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ సిపిఐ రాస్తారోకో..



**బెల్లంపల్లి,డిసెంబర్23(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బెల్లంపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్మాగాంధీ కూడలి వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...పేదలకు ఉపాధి కల్పించి ఆకలి చావులను అరికట్టేందుకు2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు.ఈ పథకం వల్ల కోట్లాది పేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి కొత్త పేరుతో ప్రవేశపెట్టడం పేదలకు అన్యాయమని విమర్శించారు.కొత్త పథకాన్ని రద్దు చేసి,ఉపాధి హామీ పథకాన్ని పాత పేరుతోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..



**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఇండిపెండెన్స్ బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ రత్నం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాస్టర్ రత్నం మాట్లాడుతూ...క్రీస్తు అందరి ప్రభువు అని మండల ప్రజలందరికీ తెలియజేస్తూ సిలువతో క్రైస్తవ భక్తులు అందరూ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరామని తెలిపారు.అనంతరం చర్చి ఆవరణలో భక్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మరియమ్మ,ఏసేపు, ప్రశాంత్,రిపుక,రుతు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దేవర శ్రీనివాస్ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు



యూరియా ఫోన్ యాప్లో ఎలా బుక్ చేయాలో

దేవర శ్రీనివాస్ రైతులకి వివరణ..

**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్23 (సూర్యరేఖ)** దేశంలోని ప్రజల ఆకలి తీర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న రైతులందరికి జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చారాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రైతులు యూరియాను ఫోన్ యాప్లో ఎలా బుక్ చేయాలో వివరించారు. ఆండ్రైడ్ ఫోన్ లో ముందుగా గూగుల్ ప్లే స్టోర్ లోకి వెళ్లి ఎరువులు (ఫర్టిలైజర్) బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని తమ ఫోన్ నంబర్ ఎంటర్ చేసి వచ్చిన ఓటీపీతో లాగిన్ అవ్వాలని సూచించారు.ఆ తర్వాత పట్టాదారు పాస్బుక్ నంబర్ ఎంటర్ చేస్తే మరో ఓటీపీ వస్తుందని,ఆ ఓటీపీని ఎంటర్ చేస్తే మీ భూమి వివరాలు కనిపిస్తాయన్నారు.మీరు ఏ పంట సాగు చేస్తున్నారో ఎంచుకుంటే,దానికి తగ్గట్టుగా మీకు ఎన్ని బస్తాల యూరియా వస్తుంది,ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో యాప్లో తెలుస్తుందన్నారు.మీకు అనుకూలంగా ఉన్న డీలర్ దగ్గర యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు.యూరియా బుక్ చేసుకున్నాక బుకింగ్ కోడ్ వస్తుందని,ఈ కోడ్ వచ్చిన తర్వాత 24 గంటల్లోగా డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవాలన్నారు. లేకపోతే ఆబుకింగ్ రద్దవుతుందని హెచ్చరించారు. సకాలంలో యూరియాను తీసుకోని సద్వినియోగం చేసుకునే వెసలుబాటుని మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల్పించారని,ఆయనకు దేవర శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# డ్రైనేజీ,తాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు




ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని చర్చికాలనీ డ్రైనేజీ,తాగునీటి సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఆదేశించారు. రజితపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మంగళవారం వాటర్ వర్క్స్ అధికారులు రజినీకాంత్ రెడ్డి,డి.ఈ.వెన్నల గౌడ్,ఏ.ఈ.రాజ్ కుమార్,ఏఎమ్ హెచ్ ఓ.సాయి తరుణ్ ఇతర డిపార్ట్మెంట్స్ అధికారులతో కలిసి చర్చి కాలనీలో పర్యటించారు.కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కొత్త పైపులైన్లను నిర్మించాలని సూచించారు. మంచినీటి సమస్యలో ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి కాలనీ అధ్యక్షులు జానీ,సుధాకర్, సతీష్,డేవిడ్,ప్రవీణ్ కుమార్, భాస్కర్ వినయ్,కిరణ్,రాజు రాయన్న ఆరోగ్య మేరీ,ఇన్నశమ్మ,సుమలత,మేరీ లుద్దిరెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,సందీప్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నరేష్ కుమార్ నర్సింగోజు



**హైదరాబాద్,డిసెంబర్23(సూర్యరేఖ)** భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నర్సింగోజు నరేష్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ లా అండ్ జ్యుడిషియల్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.కేంద్ర ప్రభుత్వం తనను స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం సంతోషకరంగా ఉందని,తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని నరేష్ కుమార్ తెలిపారు.కౌన్సిల్ మెంబర్ గా నియమించిన కేంద్ర ప్రభుత్వానికి,సహకరించిన సీనియర్ న్యాయవాదులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల గుడిమల్కాపూర్ ది శ్లోక పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్23(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ ప్రాంతంలోని జ్యోతిరావు పూలె విగ్రహం వద్ద గల దిశ్లోక ఉన్నత పాఠశాల లో పాఠశాల డైరెక్టర్ బి.అన్వేష్ ప్రర్యవేక్షణలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ ఇనిస్పెక్టర్ రాజు,సబ్ ఇనిస్పెక్టర్ జ్యోతి, అతిథులు గా పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు,లు పాల్గోని ప్రారంభించా రు.ఈ సందర్భంగా ఇనిస్పెక్టర్ రాజు మాట్లాడు తూ. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వొద్దు అని తెలియని లింకులను క్లిక్ చేయొద్దని,ఆన్లైన్ మోసా లు,ఓటీపీ షేరింగ్,నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అర్థమయ్యేలా సూచించారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.నేరాలను నియంత్రించడానికి,దర్యాప్తుకు సీసీ కెమెరాలు సహాయపడతాయని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల మర్యాదలతో అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎస్.రతన్ ప్రకాష్ జైస్వాల్,ఎం.తిరుమలరావు,అకడమిక్ ఇంచార్జ్ లావణ్య,తదితరులు పాల్గోన్నారు.

# కల్యాణ లక్ష్మి,షాదిముభారక్ చెక్కుల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)**ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 113మందికి కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. చెక్కుల పంపిణీ కార్యాలయం పార దర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని ఆయన అన్నారు.కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు త్వరగా చెక్కులు మంజూరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసిల్దార్ పూల్ సింగ్ చౌహన్,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,మీర్పేట్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్, రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## విద్యార్థులు పాఠశాలలకు ఎలా వస్తున్నారో ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి..

## జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,డిసెంబర్23(సూర్యరేఖ)** రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో యువత, విద్యార్థులు ప్రజలలో అవగాహన కల్పించాలని మంగళవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ట్రాన్స్ పోర్ట్ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.జిల్లాలో ఆటో రిక్షాల ద్వారా ప్రయాణించే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారికి కీలక సూచనలు చేశారు.ఆటో రిక్షాలలో పెద్దవారు ముగ్గురికి మించి ప్రయాణించరాదని అలాగే పిల్లలు ఆరుగురికి మించి ఎక్కించకూడదని స్పష్టం చేశారు. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్,పర్మిట్ తప్పనిసరి గా చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని,డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆదేశించారు.ఆటో నడుపుతున్న సమయంలో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చుని ప్రయాణించరాదని హెచ్చరించారు. నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా అవసరమైన ధ్రువపత్రాలు లేకపోయినా సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని గమనించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు ఎలా వస్తున్నారు తెలుసుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రహదారి భద్రత నియమాల అమలుకు రవాణా శాఖకు సహకరించాలని కోరారు.

## సెంట్రల్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నల్లుల సంగీత గోలి శ్రీనివాస్ నియామకం..

**బెల్లంపల్లి,డిసెంబర్23(సూర్యరేఖ)** సెంట్రల్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నల్లుల సంగీత గోలి శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా బెల్లంపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.నల్లుల సంగీత గోలి శ్రీనివాస్ ఇప్పటివరకు న్యాయవృత్తిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ముఖ్యంగా సామాన్యులకు న్యాయ సహాయం అందించడం,పేద వర్గాల హక్కుల పరిరక్షణలో ముం దుండి పనిచేయడం వంటి సేవలు చేశారు.ఈ కొత్త బాధ్యతలతో మరింత సమర్థంగా ప్రజాసేవ చేస్తారని న్యాయవాదులు విశ్వాసం వ్యక్తం చేశారు.



## రోడ్డుపై అస్వస్థతకు గురైన వృద్ధుడికి తక్షణ సహాయం, మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్23 (సూర్యరేఖ)** కోస్గి పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పర్యటననేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పర్య వేక్షించేందుకు మంగళవారం వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ"డాక్టర్" వినీత్ మానవత్వాని చాటుకున్నారు.దామర్ గిద్ద దాటిన అనంతరం రోడ్డుపై వెళ్తున్న ఒక ముసలి(వృద్ధుడు)వ్యక్తి అకస్మాత్తుగా కళ్ళు తిరిగి రోడ్డుపై పడిపోవడం గమనించిన ఎస్పీ వెంటనే తన వాహనాన్ని ఆపించి అక్కడ ఎటువంటి ఆలస్యం చేయకుండ తక్షణమే స్పందించిన ఎ.స్పీతమ పోలీసు ఎస్కార్ట్ వాహనంలోనే ఆవృద్ధుడిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రిలో అవసరమైన చికిత్స అందేలా అధికారులకు సూచనలు ఇచ్చిన ఎస్పీ మానవత్వం,బాధ్యతా భావంతో వ్యవహరించి ప్రజల ప్రశంసలు అందుకున్నారు.భద్రతా విధులతో పాటు ప్రజల ప్రాణరక్షణే,పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అని మరోసారి చాటి చెప్పిన జిల్లా ఎస్పీ చర్యను స్థానికులు,ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## బ్యాంకు మిత్ర సేవలు ప్రారంభం..




**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంక్ మిత్ర సేవలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో బ్యాంక్ మిత్ర సేవలు నిర్వహించే వారిమని అందులో కొన్ని అవకతవకలు జరిగినందున తిరిగి నూతనంగా బ్యాంకు మిత్ర సేవలను ప్రారంభించడం జరిగిందన్నారు. బ్యాంకు లావాదేవీలు ఎస్ఐజి గ్రూపులు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, బ్యాంకు మిత్ర సేవలు వినియోగించే వారు వారి ఖాతాలో లక్ష రూపాయలు డిపాజిట్ ఉంచుకోవాలని,డబ్బులు ఉంటేనే మా బ్యాంకు నుండి పంపిన డబ్బు జమవుతాయని తెలిపారు. గ్రూపులకు సంబంధించి పొదుపు మరియు అప్పు వివరాలు ఎప్పటికప్పుడు బుక్ లో ప్రింట్ తీసుకోని రసీదు పొందాలని ఒకవేళ తీసుకోకపోతే మోసపోతారని తెలిపారు.గ్రామం నుండి బ్యాంకు ఐదు కిలోమీటర్ల దూరం ఉన్నందున ఈ గ్రామంలో బ్యాంకు మిత్ర సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాటి అంజమ్మ లక్ష్మా గౌడ్,ఉపసర్పంచ్ దేవరాజ్,ఛానల్ మేనేజర్ వెంకటేష్,బ్యాంకు మిత్ర నిర్వాహకులు పిట్ల మౌనిక లింగంగౌడ్,దేశెట్టి లింగం,రమేష్ గౌడ్, కర్రయ్య,మల్లేశం,భాస్కర్ గౌడ్ మహిళలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి సమాధి,పేదల హక్కులపై కేంద్రం కత్తి..


**అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్**




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్23 (సూర్యరేఖ)** మాహాత్మ గాంధీ ఉపాధికి సమాధి,పేదల హక్కులపై కేంద్రం కత్తి నూరుతుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్,భగత్ సింగ్ భవన్ లో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మహాత్మా గాంధీని చంపినోళ్లు మాత్మగాంధీ పేరును ఎలా సహిస్తారు.మాత్మగాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నేడు మహాత్మాగాంధీ పేరును తొలగించేకుట్ర,పన్నుతున్నారని అన్నారు. వంద రోజులు కల్పిస్తామని చెప్పిన ఇప్పటికీ వంద రోజుల పనిదినాలు అమలుకాలేదు.కే టాయింపులు అన్ని కేంద్ర ప్రభుత్వం అనుమతితో చేయాలని ఆ దేశాలు ఇచ్చింద్రు,ఈ పనికి పోయి నోళ్లకు కూలి రాకుంటే ధర్నాలు చేస్తే అరెస్టు చేస్తారని ఆరోపించారు.ప్రజలు ప్రజాస్వామ్య వాదులు,తీవ్రంగా ఖండిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం దీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన చేయబడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో (ఏఐపీ కేఎంఎస్)జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరములు,జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మాలగ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పైపులైన్లు,డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించి, కలుషిత నీరు రాకుండా సరఫరా చేయాలి





### బిజెపి నాయకులు గోనే శ్రీకాంత్

**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో బస్తీల్లో మంచినీటిలో డ్రైనేజీ నీరు కలసి వస్తుందని,స్థానిక మహిళాలు,బిజెపి నాయకులు గోనె శ్రీకాంత్, అధ్యక్షులు దప్పు దత్తసాయి,లకు తెలియజేశారు. వారు వెంటనే స్పందించి జలమండలి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ...త్రాగునీరు కలుషితంగా రావడంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడటమే కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మంచినీటి పైపులైన్లు మరియు డ్రైనేజ్ లైనన్లు పరిశీలించి లోపాలను సరిదిద్ది ప్రజలకు శుద్ధమైన మంచినీటిని అందించాలని జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ ని కోరారు.వారు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు దొంతి ప్రభావతి మాధవేని మమత,వెంకట లక్ష్మి శ్యామల, సునీత రాంబాయి సంధ్య,కవిత బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య వ్కెద్యుల వీరారెడ్డి, తన్నీరు కొండల్ రావు,పిట్ల శ్రీనివాస్ పారుపాటి రాంరెడ్డి,ఆరగంటి రాజేష్ వేణుగోపాల్ రెడ్డి,గంజి శ్రీకాంత్,శ్రీనివాస్ చారి రామకృష్ణగౌడ్ సునీల్ నాయక్,వంశీ దేవా,సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై రాజకీయ వ్యాఖ్యలు మానుకోవాలి

### టిడిపి మణిరామ్ సింగ్

**బెల్లంపల్లి,డిసెంబర్23(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మణిరామ్ సింగ్ మాట్లాడారు.గోదావరి కృష్ణ ప్రాజెక్టులపై ఇటీవల కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రాజెక్టులపై రాజకీయ ప్రయోజనాల కోసం వ్యాఖ్యలు చేయడం సరికాదని,ప్రజల్లో ప్రాంతీయ విభేదాలు పెరిగేలా మాట్లాడటం బాధ్యతారాహిత్య మని విమర్శించారు. గత పది సంవత్సరాల పాలనలో ప్రాజెక్టుల పూర్తి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని





డిమాండ్ చేశారు.హామీలు చేసి అమలు చేయకపోవడమే ప్రజల్లో అసంతృప్తికి కారణమైందని పేర్కొన్నారు.అభివృద్ధి,పరిశ్రమల స్థాపన కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడుపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదని మణిరామ్ సింగ్ అన్నారు.ప్రజల మధ్య ఉండి పనిచేసే నాయకత్వాన్ని విమర్శించే ముందు గత పాలనపై ఆత్మపరిశీలన అవసరమని సూచించారు.ఈ సమావేశంలో ఓ.జీవరత్నం,గద్దల నారాయణ బొల్లు మల్లయ్య,సిహెచ్ రమేష్,ఎండి హసన్ తిరుపతి,ఎస్.ఎస్.పాండే,ఓదేలు మాదాసి గోపాల్ బి.సత్యనారాయణ,హరిబాబు,గోమాస వెంకటేష్ జి.రాజన్,ఎం.రాజయ్య,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు





హిందూ వ్యతిరేక శక్తుల్లారా ఖబర్దా ర్...
నారాయణపేట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన.
బంగ్లాదేశ్ దిష్టి బొమ్మ దహనం..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్23 (సూర్యరేఖ)** ప్రపంచదేశాల్లో ఉన్న హిందువులపై దాడులు చేస్తే సహించేదిలేదని,విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్, నాయకులు హెచ్చరించారు. బంగ్లాదేశ్ లో హిందూ యువకుడు దీప్ దాస్ ను కొంత మంది హత్యచేసి కిరాతకతంగా లాక్కెళ్ళి చెట్టుకి వేలాడదీసి నిప్పంటించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు జిల్లా విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ ఆధ్వర్యంలో (జస్టిస్ ఫర్ బంగ్లాదేశ్ హిందూస్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణచౌరస్తా వరకు పెద్దఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి సత్యనారాయణ చౌరస్తాలో బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ... హిందువుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను పరిగ ణలోకి తీసుకొని హిందువులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.సత్యయాదవ్,సురేఖ రాంబాబు ఉమాదేవి,కడేచుర్ రజిత,డాక్టర్ మదన్మోహన్ రెడ్డి స్వాతి,కన్న శివకుమార్,భీమ్ చందర్ గౌడ్ మురళి భట్టడ్,మనో హర్ ప్రసాద్ గౌడ్,గందె చంద్రకాంత్,శిరీష చెన్నారెడ్డి, పోషల్ వినోద్ సత్యరఘుపాల్,ప్రవీణ్,కాకర్ల భీమయ్య,మిర్చి వెంకటయ్య,చంద్రశేఖర్,పోషల్ సంతోష్ సంపంగి కృష్ణ,రఘువీర్ యాదవ్ చంద్రశేఖర్ శ్రావణ్,చరణ్ రెడ్డి,నరేష్, బొంబాయిబాలాజీ ఆకాష్,అన్వేష్,తదితరులు పాల్గొన్నారు.

# సీవర్ డైవర్షన్ పైప్ లైన్ పనులు పూర్తిచేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** నాచారం డివిజన్ ఎర్రగుంటలోని పటేల్ కుంట చెరువు పక్క నుండి సుమారు మూడు సంవత్సరాల క్రితం రూ.1.80 కోట్లతో నిర్మించిన సివర్ డైవర్షన్ పైప్ పనులు దాదాపు 80శాతం పూర్తిచేసి మధ్యంతరంగా నిలిపివేయడం జరిగింది.ఇదే విషయమై ఇరిగేషన్ ఎస్.ఈ. పార్వతీశ్వరరావుతో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సమావేశమై పైప్ లైన్ విషయమై చర్చించడం జరిగింది.త్వరలోనే మిగిలిన పనులు పూర్తిచేసి పైప్ లైన్ ఉపయోగంలోకి తేవాలని సూచించడం జరిగింది.ఈ పైప్ లైన్ పనులు పూర్తి అయితే చెరువులోకి మురుగునీరు,వ్యర్థ రసాయన కాలుష్యజలాలు రాకుండా ఉంటాయని,దీనివల్ల చెరువులోపల గుర్రపు డెక్క పెరగకుండా ఉంటుంది. దీనివల్ల నాచారంలో దోమల సమస్య తీరుతుందని తెలియజేయడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎస్ ఈ.తొందర్లోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.



## వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం:

### భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం తెరిచిన పుస్తకం..

### ప్రభు పూజారి



**నాంపల్లి,హైదరాబాద్, డిసెంబర్23(సూర్యరేఖ)** మాజీ ప్రధాని,దివంగత నాయకుడు,భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జీవితం తెరిచిన పుస్తకం అని..ప్రతి పేజీ స్ఫూర్తి దాయకం అని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభు పూజారి పేర్కొన్నారు. నారాయణ గూడ కేశవ్ మెమోరియల్ కళాశాలలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతోత్సవాలు కేంద్ర సాంస్కృతికశాఖ త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభు పూజారి పాల్గొని అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి అయన సేవలను మననం చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...బీజేపీకి బలమైన పునాది వేసిన వ్యక్తుల్లో వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారని కీర్తించారు.వాజ్‌పేయిని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ శిష్యుడిగా ఎంచుకున్నారని చెప్పారు.వాజ్‌పేయి పాలన అంటే సుపరిపాలన అని..యువతకు వాజ్‌పేయ్ ఆదర్శనం అన్నారు మాజీ ప్రధాని,దివంగత నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం తెరిచిన పుస్తకం అని,ప్రతి పేజీ స్ఫూర్తి దాయకమని,ఆయన భారత్ శక్తివంతమైన దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు.

## విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా..ఉపాధ్యాయులకు సూచించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం,డిసెంబర్23(సూర్యరేఖ)** కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అక్కడ జరుగుతున్న విద్యాబోధన,ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు,పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి,పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని,పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి,వారి అభ్యున్నతికి పాటుపడాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు.పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న అయ్యప్ప స్వామి సామూహిక మహా మండల పడిపూజ..

### గోడ ప్రతుల ఆవిష్కరణ



**మందమర్రి,డిసెంబర్23(సూర్యరేఖ)** స్థానిక శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 27న నిర్వహించనున్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సామూహిక మహా మండల పడిపూజ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని హరిహర దేవస్థాన భక్త బృందం సభ్యులు కోరారు.మంగళవారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహా మండలపూజ గోడ ప్రతులను అయ్యప్ప స్వాములు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ....ఈనెల 26న (శుక్రవారం) సాయంత్రం 5 గంటలకు ఆలయం నుండి పట్టణ వీధుల గుండా స్వామివారి నగర సంకీర్తన,అఖండ దీపం శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.27న (శనివారం)ఉదయం 5గంటలకు లక్ష్మీగణపతి హోమంతో ప్రారంభించి, స్వామివారికి వివిధ రకాల ఫలాలతో అభిషేక కార్యక్రమాలు ఉంటాయని, అలాగే 10గంటలకు అమ్మవారి చీరల వేలం,1 గంటకు శాస్త్ర ప్రీతి (అన్నప్రసాదం)కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.అదే రోజు సాయంత్రం 6గంటలకు కేరళకు చెందిన సంజీవ్ నంభూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో మహా మండల పూజ, అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

# క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** ఉప్పల్ శాంతినగర్ లోని క్రిస్టియన్ గాస్పల్ పాస్టర్ రవికుమార్,తిక్కసుశిరాజ్,ల ఆధ్వర్యంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.పాస్టర్స్ శాంతినగర్ కాలనీవాసులతో కలిసి సెమీక్రిస్మస్ కేక్ రజిత పరమేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అందరికి ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు సందేశం రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాలనీ వాసులు లింగంపల్లి రామకృష్ణ,గట్టు ఇందిరా సల్లా ప్రభాకర్ రెడ్డి,గుండెల్లి అనిత జనగాం రామకృష్ణ అలుగుల అనీల్ కుమార్ క్రిస్టియన్ గాసపాల్ పాస్టర్ రవికుమార్,తిక్క సుసిరాజ్ ఎన్.ఇజాకు,దేవిడ్,తిక్క ప్రకాష్,ఆల్వాల భాస్కర్ ఆల్వాల జైరాజ్,డి.పుష్పమ్మా,కే.ప్రకాష్ దాని ఆల్వాల అశోక్,భరత్,నవనీత మాధవి స్వప్న లావణ్య తిక్కశోభారాణి తిక్కపర్మిల ఎన్.మౌనిక జ్యోతి,రిబ్బిక,సత్య, తదితరులు పాల్గొన్నారు.

## ఊరిలోకి గొర్రెలు రాకుండా చర్యలు తీసుకోవాలి

### దుమ్ము ధూళితో ఇబ్బందులకు గురవుతున్న గ్రామ ప్రజలు..



**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గ్రామం నడి బొడ్డు నుంచి గొర్రెలు వెళ్లడంతో దుమ్ముధూళితో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు పేర్కొన్నారు.గత గ్రామ సభలో ఊర్లో నుంచి గొర్రెలు రావద్దని గ్రామస్తులంతా ఏకమై తీర్మానం చేసినప్పటికీ కురుమ కులస్తుల తీరు మారడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఉన్న సర్పంచ్ పాలకవర్గం గ్రామసభలో ఊర్లోనుండి గొర్రెలు మంద వెళ్లొద్దని తీర్మానం చేసిన తరువాత ఊర్లో నుండి రాకుండా వేరే దారి నుండి వెళ్లే వారని,సర్పంచ్ పదవి కాలం ముగిసిన వెంటనే తిరిగి కురుమ కులస్తులు గొర్రెలను ఊర్లో నుండి తీసుకెళ్లడం జరుగుతుంది.ఇదేమిటని వారిని ప్రశ్నించే వారే కరువయ్యారు.? ఎందుకంటే స్థానిక ఎన్నికలలో ఓటు బ్యాంకు కోసం కొందరు నాయకులు వారిని ఇబ్బందులు గురి చేస్తే ఓట్లు మాకు పడవేమో అని,గొల్ల కురుమస్తులను ఇబ్బందులకు గురి చేయలేదు.గ్రామంలో ప్రజల ప్రాణాల కన్నా నాయకులకు ఓటు బ్యాంకుకే ముఖ్యమైపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా కొత్తగా ఎన్నికైనటువంటి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు స్పందించి ఊర్లోనుండి గొర్రె వెళ్లకుండా ఊరు బయట నుండి వెళ్లేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**గొర్రెలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నాం..**
**శ్రీకాంత్ కిరణా షాప్ యజమాని..**

ఊరిలో నుండి గొర్రెలు వెళ్లడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నాము.రోజు సాయంత్రం అయ్యేసరికి గుంపుల మందతో గొర్రెలు వెళ్లడంతో దుమ్ము షాపులో పేరుకపోవడం జరుగుతుంది.ఇట్టి సమస్యపై ఎన్నోసార్లు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన పట్టించుకున్న వారే లేరు.నూతనంగా సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులుగా గెలుపొందిన పాలకవర్గం ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి..

**సర్పంచ్ పదవి కాలం ముగిసిందా.!గొర్రెలు పందులను పట్టించుకునే వారే లేరు..**



**నిజాంపేట గ్రామస్తుడు జీడి రాములుగౌడ్**

గతంలో సర్పంచ్ పదవి కాలం ఉన్నన్ని రోజులు గొర్రెలు గ్రామంలో నుండి వెళ్లేవి కాదు..పందులు కూడా గ్రామంలో సంతరించకుండా వాటిని పట్టించి చర్యలు తీసుకున్నారు.సర్పంచ్ పదవి కాలం ముగిసిన వెంటనే గ్రామంలో యధావిధిగా గొర్రెలు ఊర్లో నుండి వెళ్లడం.అలాగే పందులు కూడా ఇష్టానుసారంగా సంతరించడం జరుగుతుంది. ఇదేమిటని అంటే గ్రామ సర్పంచ్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు వీరిని ఏమైనా అంటే ఓటు బ్యాంకు కోల్పోతామేమోనని కురుమ కులస్తులను ఇబ్బందులకు గురి చేయలేదు. గ్రామంలో ఓటుకు ఉన్న విలువ గ్రామ ప్రజలపై లేకుండా పోయిందనే దానికి ఇదొక నిదర్శనం. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ గొర్రెల సమస్యను పరిష్కరిస్తుందా లేదా అనేది.?వేచి చూడాల్సిందే..

# 38వ హైదరాబాద్ పుస్తక మహోత్సవంలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు




**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్‌లో ఘనంగా జరుగుతున్న 38వ పుస్తక మహోత్సవంలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. పుస్తక ప్రదర్శనలో వారు తెలుగు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను పరిశీలించి, రచయితలతో సంభాషించారు. విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలను ఎంపిక చేసుకొని సాహిత్యంపై మరింత ఆసక్తి పెంచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తక ప్రదర్శనలో నిర్వహించిన సాహిత్య చర్చలు,కవితా వేదికలు,కథా వేదికల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.తెలుగు సాహిత్యాన్ని మరింతగా అభివృద్ధి చేయాలనే తపనతో వారు పుస్తక మహోత్సవాన్ని ఒక స్ఫూర్తిదాయక వేదికగా భావించారు.పుస్తక మహోత్సవాలు కేవలం పుస్తకాల ప్రదర్శనలే కాదు,అవి విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచే జ్ఞానోత్సవాలు అని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ,తెలుగు విభాగాధిపతి జల్దా విశ్వనాథ్ కుమార్ మొదలైన వారు ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని ఆరంభించారు. తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.బాలాచారి, చరిత్రకారులు డా.సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణా రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, తెలుగుభాషా చైతన్య సమితి బడేసాహెబ్ వంటి సాహితీవేత్తలను కలవడం ఉప్పల్ కళాశాల విద్యార్థులలో తెలుగు సాహిత్య అధ్యయనం పట్ల కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. తెలుగు వికీపీడియా యాంటీ డ్రగ్ సోల్జర్,అచ్చంగా తెలుగు, వేదిక్ మ్యాథమెటిక్స్ విశాలాంధ్ర బుక్ హౌజ్, వార్తాపత్రికల స్టాల్స్ విద్యార్థులను విశేషంగా ఆకర్షించాయని,తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ తెలియజేశారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ కామారెడ్డిలో ఆందోళన..



**కామారెడ్డి,డిసెంబర్23(సూర్యరేఖ)**బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్,ఇతర అనుబంధ హిందూ సంఘాలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో బంగ్లాదేశ్ అల్లరిముకల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందరరేగా ప్రతినిధులు మాట్లాడుతూ. బంగ్లాదేశ్లో హిందువులపై అమానుష దాడులు జరుగుతున్నాయని,వారి రక్షణ కోసం భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పరుగుదేశంలో ఇందు సమాజం ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందరరేగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు బంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.భారతదేశ వేసిన భిక్షతో బంగ్లాదేశ్ ఏర్పడిందని వారు అన్నారు.అలాంటి దేశం పాకిస్తాన్తో చేతులు కలిపి హిందువులపై మరణం హొూమం సృష్టించిందని వారు అన్నారు.ఇలాంటి ఘటనాలను బంగ్లాదేశ్ తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఘటనలపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొన్నారు

## మాంతమ్మ, కొత్తగూడెం ప్రాంతంలో పులి సంచారం..



**చెన్నూర్,డిసెంబర్ 23(సూర్యరేఖ)** భీమారం మండలంలోని కొత్తగూడెం మాంతమ్మ , పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నది కావున ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి అని అటవీ శాఖ అధికారులు తెలిజేశారు.ప్రజలు అందరూ పత్తి చెన్లలోకి ఉదయం 9.00 గంటల తరువాత గుంపులు గుంపులుగా వెళ్ళాలి.తిరిగి సాయంత్రం 4.00 గంటలకు చెన్ల నుండి బయటకు రావాలి.పులి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియ జేయవలెను. పశువుల కాపరులు కూడా అడవి లోనికి వెళ్లకూడదు అని తెలియజేసారు.

## అప్పాజీపల్లి నూతన సర్పంచ్ వెంకట్ గౌడ్ ను సన్మానించినపొతంశెట్టిపల్లి యూత్ సభ్యులు..



**కొల్చారం,డిసెంబర్23(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగా భారీ మెజార్టీతో గెలుపొందిన నాయిని వెంకట్ గౌడ్(గజిని)ని మంగళవారం పోతంశెట్టిపల్లి యువకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డమీద శ్రీనివాస్, దుర్గేష్ లడ్డు,పోనేష్ మహేష్,బ్రహ్మం అంజి, తదితరులు పాల్గొన్నారు.

## రెండంతస్తుల భవనంపై నుంచి దూకి ఎలక్ట్రీషియన్ వ్యక్తి మృతి



**రాజేంద్రనగర్,డిసెంబర్23 (సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు రెండంతస్తుల భవనంపై నుంచి ఓ ఎలక్ట్రిషియన్ కింద పడి మృతి చెందాడు.ఈ సంఘటన రాజేంద్ర నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎలక్ట్రీషియన్ వాజిద్(32) హిమాయత్ సాగర్ వద్ద నిర్మాణంలో ఉన్న రెండంతస్తుల భవనంపై నుంచి పడి మృతి చెందాడు.స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని వాజిద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి సర్పంచ్ లను సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు





**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)**మండలంలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ చిమ్మణ మైనశైలజ శ్రీనివాస్,నందిగామ గ్రామ సర్పంచ్ ఆకులశేరి సప్నరమేష్,నిజాంపేట సర్పంచ్ చలిమేటి నరేందర్, ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,రాంపూర్ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్,లను మంగళవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దేశ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల ఆకర్షితులవుతున్నారని తెలిపారు.జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులనే గెలిపించుకుంటారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బంగారు భవిష్యత్తుకు మనసా వాచా కర్మణా ఆచరిస్తూ సమిష్టిగా కృషి చెయ్యాలి





సహజ వనరుల సిరులవేణి సింగరేణి ఆవిర్భావ వేడుకలు..

సింగరేణి ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణా

**మందమర్రి,డిసెంబర్23(సూర్యరేఖ)** మనం మనకోసం,మన కంపెనీ కోసం,మన రాష్ట్రం కోసం పనిచేస్తున్నామనే భావాన్ని మనసా వాచా కర్మణా ఆచరిస్తూ ప్రతి ఒక్క ఉద్యోగి సమిష్టిగా కృషి చేస్తూ తెలంగాణ మణి కిరీటం సింగరేణి సంస్థకు మంచి పేరును,భవిష్యత్ తరాలకు బంగారు భవిష్యత్తును అందించాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు.1889 సంవత్సరంలో బొగ్గు తవ్వకాలను ప్రారంభించి, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి,ప్రగతి పథానా సాగుతూ దేశానికి వెలుగులు నింపుతూ, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎందరికో జీవనోపాధి కల్పిస్తున్న సింగరేణి సంస్థ137అడుగు పెట్టిన సందర్భంగా సహజ వనరుల సిరులవేణి సింగరేణి ఆవిర్భావ వేడుకలను మందమర్రి ఏరియాలో ఘనంగా నిర్వహించారు.సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి,అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉద్యోగుల శ్రమతోనే బొగ్గు వెలికి తీసే స్థాయి నుండి ప్రపంచ దేశాలతో దీటుగా అత్యాధునిక యంత్రాలను ఉపయోగించే స్థాయికి సింగరేణి చేరుకుందని అన్నారు.దేశాలలోని బహిరంగ గనులలో అన్ని బొగ్గు గనులకు దీటుగా సింగరేణి సంస్థ పని చేస్తుందని అన్నారు.సింగరేణి ఉత్పత్తి మాత్రమే ధ్యేయంగా కాకుండా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి కూడా బాధ్యతగా పనిచేస్తుందని తెలియజేశారు.ఈ సంవత్సరం 2025-26,ఏప్రిల్ 2025 నుంచి ఈ నెల 17వ తారీఖు వరకు కంపెనీ మొత్తానికి నిర్దేశించిన ఉత్పతి లక్ష్యం 48.34 మెట్రిక్ టన్నులు కాగా 41.11మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసి 85శాతం సాధించామని తెలిపారు. ఏరియాలో 5976 మంది పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా రూపాయలు ఎనిమిది లక్షల కార్పొరేట్ వైద్య బీమా సదుపాయం మన కంపెనీ అందిస్తుందని వారు తెలిపారు. ఉద్యోగులు సొంతగృహ నిర్మాణానికి తీసుకున్న పది లక్షల రుణం మీద చెల్లించే వడ్డీని సింగరేణి సంస్థ చెల్లిస్తోందని ఇప్పటివరకు 570 మందికి ఇంటి రుణంపై వడ్డీ చెల్లించామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏరియాలో 110 మెగావాట్ల సౌర విద్యుత్ శక్తిని కూడా ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ఏరియాలో ఉత్తమ అధికారులు,ఎన్ సిడబ్ల్యుఎ ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ ఎస్ఓటు జిఎం జివిఎల్ ప్రసాద్,సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్, ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్,సీనియర్ పర్సనల్ అధికారి శంకర్ జనరల్ మేనేజర్ కార్యాలయ ఉన్నతాధికారులు,సిబ్బంది,అన్ని గనుల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఉప్పల్ లో విశ్వహిందూ పరిషత్,హిందూ సంస్థల నిరసన




**ఉప్పల్,డిసెంబర్23(సూర్యరేఖ)** విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా,హిందూ సంస్థలు ఆధ్వర్యములో మంగళవారం ఉప్పల్ రింగ్ రోడ్డులో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుచున్న ఆరాచకాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఉప్పల్ జిల్లా అధ్యక్షుడు ముక్తానాగ రమేశనాయుడు మాట్లాడుతూ...ఏది ఏమైనా హిందువులు ధైర్యం కోల్పోవద్దని,దేశ రక్షణలో హిందువులందరూ పనిచేయావలసిన ప్రతి ఒక్క హిందువుకు ఉందని తెలియజేస్తున్నాం అంతేకాకుండా ఇక్కడున్న ప్రభుత్వాలు కనీసం బంగ్లాదేశ్ లో ఉన్నటువంటి హిందువులకు ధైర్యాన్ని కూడా ఇవ్వక పోవడం చాలా దురదృష్టకరంగా ఉంది.అంతే కాకుండా కొన్ని హిందూ వ్యతిరేక శక్తులు అక్కడున్న హిందువులపై చలోక్తులు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారు.ఈ విషయంపై కూడా విశ్వహిందూ పరిషత్ మీ అందరికి కూడా ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండ చేయవలసిందిగా తెలియజేస్తున్నాం దేశ రక్షణ మాత్రమే కాకుండా ఏవత్ ప్రపంచంలో ఎక్కడ ఉన్నా హిందువులకు హిందువులు మాత్రమే బాధ్యతగా ఉండవలసిందిగా అని మరొకసారి తెలియజేస్తున్నాం. ప్రభుత్వాలు మైనారిటీపై ఇతర మతస్తులపైన మీరు చూపిస్తున్న ప్రేమ తగ్గించి దేశ రక్షణపై బాధ్యతాయుతంగా పని చేయవలసిందిగా రాజకీయ నాయకులకు ఇక్కడ భారత దేశంలో మైనారిటీలుగా జీవిస్తున్న వారు కూడా ఈ దేశం పెట్టిన నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.. ఈ దేశంలో ఈ దేశానికి సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను కట్టుబాట్లను ప్రతి ఒక్కరు కూడా బాధ్యతతో ఉండాల్సిందిగా తెలియజేస్తున్నాం జై భారత్ ఈ కార్యక్రమంలో ఉప్పల్ జిల్లా కార్యదర్శి తాడురు రమేష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు సాయికృష సహకార్యదర్శి ఇంద్రాల రమేష్, బినవేణి స్వామి యాదవ్ బజరంగ్ దళ్ సంయోజక్ సునీల్ నాయక్, మాతృశక్తి సహా సంయోజక్, అరుణశ్రీ దుర్గావాహి ని సంయోజిక కృషవేణి ఈ నిరసన కార్యక్రమం లో హిందూ బంధువులు వందలాదిగా పాల్గొనడం మే కాకుండా రాజకీయ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు ఉప్పల్ గోనె శ్రీకాంత్ ముదిరాజ్, ఉప్పల్ డిపో దగ్గర నుంచి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బండారి పవన్ రెడ్డి మేడిపల్లి మండలం అధ్యక్షులు రాంపల్లి గిరి, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగుల సుదర్శన్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డిఎంఅండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అడ్వైజరీ పిసిపి,ఎండిటి సమావేశం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,డిసెంబర్23(సూర్యరేఖ)** జిల్లాస్థాయి అడ్వైజరి పిసిపి ఎండిటి సమావేశం మంగళవారం డిఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ లో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్య మాట్లాడుతూ. ప్రతినెల స్కానింగ్ సెంటర్లను పిఓ డిప్యూటీ డిఎంహెచ్వో అధికారులు తప్పనిసరిగా సందర్శించి వారి వారి స్కానింగ్ సెంటర్లలో సెంటర్లో పామ్ ఎఫ్ లను మరియు రిజిస్టర్స్ ను వెరిఫై చేస్తూ వారికి తగిన సూచనలు చేయవలసిందిగా కోరడమైనది.అదేవిధంగా పిసిపిని టాక్ ను అతిక్రమిస్తే షోకాజ్ నోటీసులను జారీ చేయవలసిందిగా ఆదేశించడం అయినది.జిల్లా అంతట పాఠశాలలో కళాశాలలో మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సమావేశాలలో భేటీ బచావో బేటి పడావో అనే అంశంపై అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడమైనది.ఈ సమావేశంలో నాలుగు స్కానింగ్ సెంటర్ల పర్మిషన్ గురించి చర్చించి పర్మిషన్ కొరకు డిస్ట్రిక్ట్ అప్రోప్రైట్ అథారిటీ అథారిటీ కమిటీకి అప్రూవల్ కొరకు పంపించవలసిందిగా ఆదేశించడం అయినది.లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినచో బీసీ పెనిమిటి ఆక్ట్ ప్రకారము కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ హేమీమా గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య,డాక్టర్ శిరీష,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్, సఖి కోఆర్డినేటర్ కవిత,డెమో వేణుగోపాల్,స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీధర్ హెచ్ ఓ చలపతి,జూనియర్ అసిస్టెంట్ యాదగిరి పాల్గొన్నారు

## బహుభాష వేత్త పీవీ నరసింహారావు

కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి



**కామారెడ్డి,డిసెంబర్23 (సూర్యరేఖ)**దేశ ఆర్థిక సంస్కరణల బాధ్యుడు తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అని కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి కొనియాడారు పివి నరసింహారావు వర్ధంతి సందరరేగా హైదరాబాద్ లోని టీవీ జ్ఞాన్ భూమి వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రామచంద్రారావుతో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... బహుభాషా కోవిదుడుగా రచయితగా పీవీ నరసింహారావు అందించిన సేవలు కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేస్తూ ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చరిత్రమని అన్నారు.తొలి తెలుగు ప్రధానిగా ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పివి కీర్తి గడిచారని ఆయన అన్నారు

## సర్పంచ్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో బండి ప్రభాకర్ యాదవ్

ఎమ్మెల్యే అభివృద్ధితోనే గ్రామాల్లో కాంగ్రెస్ బలం..



**బెల్లంపల్లి,డిసెంబర్23 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్, బెల్లంపల్లి 13వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ హాజరై నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ...బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాలు మార్గదర్శకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టమైన మార్పు తీసుకువచ్చాయని చెప్పారు.రోడ్లు, తాగునీరు,పారిశుద్ధ్యం,సంక్షేమ పథకాల అమలులో వచ్చిన పురోగతిపై ప్రజలకు నమ్మకం పెరిగిందని, అదే విశ్వాసం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతుగా మారిందని తెలిపారు.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు.స్థానిక సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి ముందడుగు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొడ్డు నీలవర్మ (ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి),జమ్మికుంట విజయ్ కుమార్, మైనార్టీ నాయకులు అనీఫ్,ఎం.ఏ.సలీం,ఖదీర్ మీర్జా, మాచర్ల గట్టయ్య,నాగనవేణి నరేష్,గీస రాజేశం, మురళి,మాచర్ల సదయ్య గాజన వేణి సంపత్తో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ,సొమ్ము మీ,హక్కు నినాదంతో వివిధ బ్యాంకుల ఆధ్వర్యంలో అవగాహన





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్23 (సూర్య రేఖ)** మీ,సొమ్ము మీ,హక్కు నారాయణపేటజిల్లా క్లైమ్ చేసుకొని ఆస్తుల పరిస్కరం కోసం మూడు నెలల "మీసొమ్ము. మీహక్కు"నినాదంతో మంగళవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో లీడ్ బ్యాంక్ ఆఫీసు ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిదిగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్బిఐ నుండి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రెహమాన్,ఎస్బిఐ రీజనల్ కార్యాలయం నుండి సిఎం సత్యప్రకాష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ. క్లెయిమ్ చెయ్యని పొదుపు ఖాతాలను ఏ విదంగా తిరిగి స్వంత యజమానులు పొందవచ్చొ తెలిపారు.జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా అధికారులను పుర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...జిల్లా శాఖలు,పౌరుల తమ క్లైమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు,సులభంగా పొందేలా ముక్యంగా ఎక్కువ మొత్తంలో గవర్నమెంట్ ఖాతాలు ఉన్నందున వాటిని సెటిల్ చేయడం కొరకు బ్యాంకులు తగు విదంగా పనిచేయాలని కోరారు. అదే విదంగా జిల్లా అదికారులను తమఖాతాలు త్వరగా బాంకుల్లో సంప్రదించి సెటిల్ చేసుకోని నిదులు లబయత చేసుకోవాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమం చాలా ముక్యమైనదని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించికోవాలని అన్నారు.రెహమాన్ మాట్లాడుతూ...ఎక్కువ సంక్యలో క్లెయిమ్ చేసిన బ్యాంకులకు ఆర్బిఐ ప్రత్యక ప్రోత్సాహకాలు ప్రకటించినదని ఈ అవకాశాన్ని బాంకులు సద్వినియోగించు కోవాలని కోరారు.నిరర్ధిక ఆస్తులకు సంబందించిన అసలైన వారసులు అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులు, ఇతర సంస్థలను సంప్రదించి ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిభిరంలో పాల్గొన్న బ్యాంకులు ఎస్బిఐ,తెలంగాణ గ్రామీణ బ్యాంక్,యూనియన్ బ్యాంక్,కెనరా బ్యాంక్,బ్యాంక్ ఆఫ్ ఇండియా తమస్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగధరులకు సేవలు అందించారు.అర్హులైన క్లెయిమ్ దారులకు సెటిల్మెంట్ పత్రాలను పంపిణీ చేశారు.సిఎం సత్యప్రకాశ్,ఎంపీడీవోలు పంచాయత్ సెక్రియట రీస్ ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రభుత్వ అక్కౌంట్స్ సెంటిల్ మెంట్ కోసం తమ బ్రాంచ్ లు ప్రేత్యేక శ్రద్ద తీసుకుంటున్నాయని తెలియజేశారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ఎస్ విజయ్ కుమార్,నాబార్డ్ డిడిఎం షణ్ముఖచారి, ఎస్బిఐ సివిల్ లైన్స్ చీఫ్ మేనేజర్ జేమ్స్ డేవిడ్, ఎస్బిఐ నారాయణపేట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ప్రదీప్,ఎస్బిఐ మక్తల్ చీఫ్ మేనేజర్ ప్రసన్న కుమార్,కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ హిమానషు డిపిఓ సుధాకర్ పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి







**ఆ దిశగా అధికారులు కార్యాచరణ కొనసాగించాలి..**
**అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి..**
**నర్వ యాస్పరేషన్ బ్లాక్ లో విస్తృతంగా పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి స్వప్నాదేవిరెడ్డి**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్23 (సూర్యరేఖ)**ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా అధికారులు కార్యచరణను కొనసాగించాలని కేంద్ర ప్రభారీ అధికారి,స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ స్వప్నా దేవిరెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కు వచ్చిన ఆమె మంగళవారం జిల్లాలోని నర్వ యాస్పరేషన్ (బ్లాక్)మండలం లోని పెద్ద కడుమూరు నర్వ రాయికోడ్ గ్రామాల లో విసృతంగా పర్యటించారు.ఆయా గ్రామాల్లో పాఠశాలలు అంగన్ వాడీ కేంద్రాలు,ఆరోగ్య కేంద్రాల్లో వసతులు, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు మహిళల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను పర్యవే క్షించారు.ముందుగా పెద్ద కడుమూరు గ్రామానికి చేరుకున్న కేంద్ర ప్రభారీ అధికారి అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో పిల్లల అభ్యా సనసామర్థ్యాలను పరిశీలించారు.అంగన్ వాడీకేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సరస్వతీ మాత విగ్రహాని కి పూజలు నిర్వహించి,జ్యోతి ప్రజ్వాలన చేశారు. అక్కడే గ్రామానికి చెందిన గర్భిణీలకు చీర, గాజులు పసుపు కుంకుమ పెట్టీ శ్రీమంతం చిన్నా రులకు అక్షరాభ్యాసం,అన్న ప్రాసన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నర్వమండలం యాస్ప రేషన్ బ్లాక్ కింద 2023లో ఎంపికైన తర్వాత అభివృద్ధి చెందిందని అన్నారు.కానీ ఇంకా చాలా అభి వృద్ధి చెందాలని,యాస్పిరేషన్ బ్లాక్ స్టేట్ ర్యాంకింగ్ లోమూడోస్థానం నుంచి మొదటి స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు. అయితే అందుకు ప్రజల సంపూర్ణ సహకారం అవసరం అని అన్నారు.విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.అదే గ్రామంలోని పల్లె దవాఖానకు వెళ్లి గ్రామస్థులకు చేసే వివిధ రకాల వైద్య పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం నర్వ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను, రాయికోడ్ లోని మోడల్ అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప,డీఈఓ గోవింద రాజులు,జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి,హౌసింగ్ పీడీ శంకర్ నాయక్,నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్,పెద్ద కడుమూరు సర్పంచి గోవింద్ యాస్పరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలజీ వ్యవసాయశాఖ అధికారిని,సీడీ పీవో,ఎంపివోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు 500 మందితో పటిష్ట బందోబస్తు





**కమాండ్ కంట్రోల్ ఏర్పాటు,సీసీ కెమెరాల ద్వారా నిఘా..**
**ఆకతాయిలపై షీటీం,మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా..**
**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**మెదక్,డిసెంబర్23(సూర్యరేఖ)**క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్‌లోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌ను భారీ సంఖ్యలో భక్తులు సందర్శించనున్న నేపథ్యం లో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి.శ్రీని వాసరావు తెలిపారు. పోలీస్ సిబ్బందిని 4 సెక్టార్‌లుగా,మూడు షిఫ్ట్‌లుగా విభజించి నిరంతర పర్యవేక్షణలో మొత్తం 496 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు విధులు ఏర్పా టు చేసినట్లు వెల్లడించారు.ఇందులో డీఎస్పీలు 4,సీఐలు 12,ఎస్సైలు?47, ఎస్సైలు 31,హెడ్ కానిస్టేబుళ్లు 46,పోలీస్ కానిస్టేబుళ్లు185,హోంగా ర్డులు87, 3క్యూఆర్టీ బృందాలు 51మంది,3 రోప్ పార్టీలు 33 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ బందోబస్తును కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. అలాగే తమతో తీసుకువచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అపరిచితులను నమ్మి విలువైన వస్తువులు ఇవ్వకూడదని సూచించారు. జాతరలో ఆకతాయిల నియంత్రణ కోసం షీటీమ్‌లు,మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చిన్నారులు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమాచారం ఇవ్వాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.భద్రతలో భాగంగా బీడీ టీమ్‌లు,డాగ్ స్క్వాడ్‌లు మోహరించామని,భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు.చివరగా జిల్లా ప్రజలకు ఎస్పీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ.ఎస్ మహేందర్,డియస్పిలు ప్రసన్న కుమార్,నరేందర్ గౌడ్ రంగానాయక్ సీఐలు ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలను జిఎం కార్యాలయాలకు పరిమితం చేయడంతో నల్ల బ్యాడ్జిలతో నిరసన..



**మందమర్రి,డిసెంబర్23(సూర్యరేఖ)**ప్రతి యేట కార్మిక కుటుంబాలతో వైభవంగా నిర్వహించుకునే సింగరేణి ఆవిర్భావ వేడుకలను, ఈ సంవత్సరం నిధుల కొరతతో సాదా సీదాగా నిర్వహించాలని జనరల్ మేనేజర్ కార్యాలయాలకు మాత్రమే పరిమితం చేయడాన్ని నిరసిస్తూ సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.మంగళవారం ఏరియాలోని కేకే 5 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక గుర్తింపు సంఘం ఏఐటియూసి ఆధ్వర్యంలో కేకేపై గనిపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ కుమార్ లు మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం సింగరేణి మైదానంలోకార్మికులు కుటుంబాలతో వేడుకలో పాల్గొనే అవకాశం కోల్పోవడం బాధాకరమని అన్నారు. కార్మికులు,కార్మిక కుటుంబాలతో నిర్వహించుకునే సింగరేణి వేడుకలు గత బడ్జెట్‌లో నుండి 70శాతం కోత విధించి జిఎం కార్యాలయాలకు పరిమితం చేయడం యాజమాన్య వైఖరి దుర్మార్గమని అన్నారు.యజమాన్యం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి వేడుకలను సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియూసి బహిష్కరిస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మందమరి ప్రీమియర్ లీగ్ విజేత విజయ్ ఎలెవన్ జట్టు..

**మందమర్రిలో క్రీడాకారులకు కొదవలేదు..**
**గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం..**
**నిర్వాహకుడు గడల రమేష్**



**మందమర్రి,డిసెంబర్23(సూర్యరేఖ)**స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం వేదికగా గత పది రోజులుగా జరుగుతున్న మందమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం తుది దశకు చేరుకుంది.మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయ్ 11జట్టు సజ్జు ఎలెవెన్ జట్లు నువ్వానేనా అన్నట్లుగా తలపడగా విజయ్ 11 జట్టు విజేతగా నిలిచింది.ఈ టోర్నమెంట్ లో మొదటగా బ్యాటింగ్ కు దిగిన సజ్జు లెవెన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది.89 పరుగుల లక్ష్య చేతనతో బ్యాటింగ్ కు దిగిన విజయ్11జట్టు10.3 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని చేదించి విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన చెట్లు విజయ్ 11టీమ్ క్రీడాకారులు ఈదునూరి గణేష్15 బాల్స్ లో 31 పరుగులు సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు.ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ గడల రమేష్ మాట్లాడుతూ...యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ వారి భవిష్యత్తును కాపాడుకోవాలనే లక్ష్యంతో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లో నిర్వహించి యువతను క్రీడల పట్ల ఆసక్తి చూపేలా వారి దృష్టిని మరల్చుతున్నామని నిర్వాహకుడు రమేష్ తెలిపారు.అలాగే క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఎవరైనా సరే ఇలాంటి టోర్నీలో పాల్గొని వారి ప్రతిభను కనబరచాలని ఈ సందర్భంగా సూచించారు.

## దొంగతనం కేసును చేదించిన దామరగిద్ద పోలీసులు




**దామరగిద్ధ,డిసెంబర్23 (సూర్య రేఖ) :** దామరగిద్ధ మండల పరిధిలో దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మొగల్ మడక గ్రామానికి చెందిన కోనాపురం వెంకటేష్ అనే వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు ఫిర్యాదు అందిన నేపథ్యంలో దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసు దర్యాప్తులో నిందితులు కర్ణాటక రాష్ట్రం, తిలార్కోట్ గ్రామానికి చెందిన కూరుకు నవీన్,బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాస్ లు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు.వారిని పట్టుకొని వారి వద్ద నుంచి ఒక్కొక్కటి అర్థ తులం చొప్పున రెండు బంగారు ఉంగరాలు,ఆరు మాసాల బరువున్న చెవి కమ్మలు,16 వెండి ఉంగరాలు,ఒక వెండి బ్రాస్లెట్,రూ.30 వేల నగదును స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఎస్సై రాజు వెల్లడించారు.ఈ కేసును సమర్థవంతంగా చేదించిన పోలీసు సిబ్బందిని ఎస్సై రాజు అభినందించారు.

# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం

**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు**

**ఎర్త్ మినరల్స్,క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలి**

**సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయ భవనాన్ని ప్రారంభించి,జేవీఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం**





**ఖమ్మం,డిసెంబర్23(సూర్య రేఖ) :** ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక,ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సీఎండీ.కృష్ణ భాస్కర్,ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్,సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ. 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు.థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని,విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని,కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని,విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు.నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని,మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నాయని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని,రేర్ ఎర్త్ మినరల్స్,క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు.గ్లోబల్ స్థాయికి ఎదిగాలని ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు.గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామ ని,భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ. సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని,నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని అన్నారు.సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్,ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారని,ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40 కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించామని మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని అన్నారు. అంతకుముందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు.అనంతరం డిప్యూటీ సీఎం జివిఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి సింగరేణి అధికారులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలు







**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా దండంరాజు రాంచందర్ రావు**

**హైదరాబాద్,డిసెంబర్23(సూర్యరేఖ)**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర రాజధానిలో ఘనంగా నిర్వహించారు.హైదరాబాద్ నాగోల్ ప్రాంతంలోని లలితనగర్ లో మంగళవారం అసోసియేషన్ సర్వసభ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెన్షనర్ల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న దండంరాజు రాంచందర్ రావు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోశాధికారిగా ఎం. విజయబాబు నూతన ప్రధాన కార్యదర్శిగా అళవందార్ వేణుమాధవ్ సలహాదారుగా టి. ఉమాకర్ ఉపాధ్యక్షులుగా బంగారి రాజయ్య, బీరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు మాట్లాడుతూ...గత ఏడు సంవత్సరాలుగా డిసెంబర్ 23న సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించుటకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చిన విధంగా సింగరేణి మెడికల్ కార్డుకు ప్రస్తుతం ఇస్తున్న 8లక్షలకు అదనంగా రెండు లక్షలు తక్షణమే అమలు చేయుటకు సర్కులర్ విడుదల చేయకపోవడం,గత 27 సంవత్సరాల నుండి పెన్షన్ సమీక్ష జరిపి పెంపొందించకపోవడం వలన దేశ వ్యాప్తంగా 1000 రూపాయలలోపు దాదాపు 2లక్షల మంది పెన్షన్ పొందుతున్నారని,దినదినం జీవితం గడవడం కష్టతరమవుతుందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.వైద్య సౌకర్యాలు కల్పించుటకు సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, పెన్షన్ విషయంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవుటకు తగు విధముగా నిరంతర ప్రయత్నం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించినది.పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లోకసభలో పెన్షన్ పెంపొందించుటకు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయినారని,అలాగే మెరుగైన వైద్య సౌకర్యాల గురించి ఇటీవల రాష్ట్రమంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి సింగరేణి చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళి అమలు పరచి తక్షణమే తగు చర్యలు తీసుకొనుటకు హామీ ఇచ్చారని అందుకు వారికి ఈ సమావేశంలో పెన్షనర్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 200 మంది సింగరేణి పెన్షనర్లు పాల్గొన్నారు.

## కుక్కల్లో చర్మ వ్యాధి

**మనుషులకు సోకే ప్రమాదం**

**వైద్యుల హెచ్చరిక**



**ఖమ్మం,డిసెంబర్23(సూర్య రేఖ) :** ఖమ్మం జిల్లా పరిధిలో పలు గ్రామాల్లో కుక్కలు చర్మ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నాయి.శరీరమంతా మచ్చలు,దురదతో అవి విలవిల్లాడుతున్నాయి.ఈ వ్యాధి ఒకదాని నుంచి మరొకదానికి వ్యాపిస్తుండటంతో పాటు,వ్యాధిగ్రస్త కుక్కలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో తిరుగుతుండటంతో మనుషులకు సోకే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.మాంసం దుకాణాల వద్ద కోడి వ్యర్థాలను తినడం వల్ల ఈ వ్యాధి వస్తుందని,కోళ్ల పెంపకంలో వాడే యాంటీబయాటిక్స్, మందుల అవశేషాలు పేగుల్లో నిల్వ ఉండటమే దీనికి కారణమని పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.హరికృష్ణ తెలిపారు.గాలి ద్వారా కూడా వ్యాపించే ప్రమాదం ఉందని,అధికారులు వీధి కుక్కల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

## కాచాపూర్ లో ఒకే కుటుంబాన్ని ఆధిపత్యం..



**కామారెడ్డి,డిసెంబర్23(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూరు మండలం కాచాపూర్లో మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ కుటుంబానికి గ్రామ ప్రజలు పట్టం కడుతున్నారు. 2007 సంవత్సరంలో నీటి సంఘం అధ్యక్షుడిగా 2013లో సొసైటీ డైరెక్టర్ గా 2016లో ఎంపీపీగా ఎన్నికయ్యారు. 2019లో ఆయన సతీమణి బైండ్ల సులోచన గ్రామసర్పంచిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన సోదరుడు బైండ్ల దశరథం ఉపసర్పంచిగా ఆయన కుమారుడు వార్డు సభ్యుడిగా కొనసాగుతున్నారు.కాగా మాజీ ఎంపీపీ సుదర్శన్ ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు

## దొంగతనం కేసును చేదించిన దామరగిద్ద పోలీసులు.





**నారాయణపేటజిల్లాప్రతినిధి,డిసెంబర్23(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా,దామర్ గిద్ద మండలం మొగల్ మడక గ్రామానికి చెందినకోనాపురం వెంకటేష్(తండ్రి: ఆశప్ప) అనే వ్యక్తి ఇంటిలో ఈ నెల 18వ తేదీ గుర్తు తెలియనివ్యక్తులు దొంగతనం చేసినట్లు ఫిర్యాదు అందిన నేపథ్యంలో దామరగిద్ద పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని దామర్ గిద్ద ఎస్సై రాజు తెలిపారు.ఈ కే సు దర్యాప్తులో భాగంగా సంఘటన స్థలంలో సేకరించిన ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా దర్యాప్తు కొనసాగించగా నిందితులు కర్ణాటక రాష్ట్రం,తిలా ర్కోట్ గ్రామానికి చెందిన కూరుకు నవీన్ (తండ్రి నరసప్ప)బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాస్ (తండ్రి సాయప్ప)అని గుర్తించడం జరిగిందన్నారు.నిందితుల నుండి దొంగిలించిన ఒక్కొక్కటి అర్థతులం చొప్పు న రెండు బంగారు ఉంగరాలు,ఆరు మాసాల బరువున్న చెవి కమ్మలు,16 వెండి ఉంగరాలు ఒక వెండి బ్రాస్లెట్, రూ.30వేలు నగదును స్వాధీనపరచు కోవడం జరిగిందని తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఎస్సైరాజు వెల్లడించారు.ఈ కేసును సమర్థవంతంగా చేదించిన పోలీసు సిబ్బందిని ఎస్సై రాజు అభినందించారు.

## ప్రజలకు స్వచ్ఛమైన పారదర్శకమైన పాలన అందించాలి.

**ఇలియాస్ అలీ**



**కామారెడ్డి,డిసెంబర్23 (సూర్యరేఖ)** ప్రజలకు స్వచ్ఛమైన పారదర్శకమైన పాలన అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఇలియాస్ అలీ పేర్కొన్నారు.కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కామారెడ్డి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామాల సర్వతో ముఖ అభివృద్ధికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని, నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి సర్పంచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా సర్పంచులు కృషి చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయని, ఎవరు అధైర్యపడవద్దని ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలిచాం ఇదే ఉత్సాహంతో రానున్న మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలందరికీ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు






# ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో ఆసక్తి రేపుతున్న రవి బాబు..

## ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో వస్తున్నాడో..!

క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమాకాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను రేపు ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం సినిమాపై మరింత నమ్మకాన్ని పెంచుతోంది. కంటెంట్‌కు పెద్దపీట వేసే ఈ బ్యానర్ల నుంచి ఒక నాణ్యమైన సినిమా రాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు డిఫరెంట్ కాన్సెప్ట్స్, వినూత్న కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా అదే స్థాయిలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది. రేపు రాబోయే అధికారిక ప్రకటనతో ఈ సినిమాపై ఉన్న ఉత్కంఠ మరింత పెరగడం ఖాయం.

# క్రిస్టోఫర్ నోలన్ 'విజువల్ మ్యాజిక్'.. గూస్ బంప్స్ తెప్పిస్తున్న 'ది ఒడిస్సీ' ట్రైలర్!




'ఓపెన్‌హైమర్'తో ఆస్కార్‌ను కొల్లగొట్టిన గ్లోబల్ లెజెండరీ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తన తదుపరి విజువల్ వండర్ 'ది ఒడిస్సీ'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. గ్రీకు పురాణాల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హోమర్ రాసిన పురాతన గ్రీకు మహాకావ్యం 'ది ఒడిస్సీ' ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ట్రోజన్ యుద్ధం ముగిసిన తర్వాత 'ఒడిస్సియస్' తన స్వస్థలమైన ఇథాకాకు చేరుకోవడానికి పదేళ్లపాటు సముద్రంలో ఎదుర్కొన్న సాహసోపేతమైన ప్రయాణం, గ్రీకు దేవతలు, రాక్షసులతో చేసిన పోరాటాన్ని నోలన్ తన స్టైల్‌లో చూపించబోతున్నారు. ఇందులో ఒడిస్సియస్‌గా మ్యాట్ డామన్ నటిస్తుండగా, ఇతర ప్రధాన పాత్రల్లో టామ్ హాలండ్ (కుమారుడు టెలిమాకస్‌గా), యాన్ హాత్వే (భార్య పెనెలోప్ గా) కనిపిస్తున్నారు. ఇంకా జెండయా, రాబర్ట్ ప్యాటిన్సన్ వంటి స్టార్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.

# సంక్రాంతి బరిలో శర్వానంద్.. 'నారీ నారీ నడుమ మురారి' టీజర్ రిలీజ్




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నారీ నారీ నడుమ మురారి'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. టీజర్ ప్రారంభమే చాలా ఆసక్తికరంగా ఉంది. శర్వానంద్ హీరోయిన్ సాక్షి వైద్యను ప్రేమించి, పెళ్లికి సిద్ధమవుతాడు. అంతా సవ్యంగా సాగుతోంది అనుకున్న తరుణంలో.. అతని ఆఫీస్‌లోకి కొత్త టీమ్ లీడర్‌గా సంయుక్త మీనన్ ఎంట్రీ ఇస్తుంది. అయితే ఆమె మరెవరో కాదు, హీరోకి ఎక్స్ గర్ల్‌ఫ్రెండ్. అయితే తన పెళ్లి ఆగిపోకుండా ఉండటానికి హీరో పడే పాట్లు, ఇద్దరమ్మాయిల మధ్య చిక్కుకుని అతను పడే ఇబ్బందులు నవ్వులు పూయిస్తున్నాయి. శర్వానంద్ కామెడీ టైమింగ్, ముఖ్యంగా సత్య మరియు సునీల్‌తో కలిసి చేసే హంగామా సినిమాపై అంచనాలను పెంచేసింది. ఏకే ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# దుల్కర్ సల్మాన్ సినిమాలో దసరా యాక్టర్.. ఇంతకీ రోల్ ఏంటో మరి?



మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులు, మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ రీసెంట్‌గా కొత్త తెలుగు సినిమాను ప్రకటించగా.. DQ41 (వర్కింగ్ టైటిల్)తో వస్తోంది. రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని వన్ ఆఫ్ ది టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. తాజాగా ఈ చిత్రంలో మరో టాలెంటెడ్ యాక్టర్ జాయిన్ అయ్యాడు. రీసెంట్‌గా ది గర్ల్ ఫ్రెండ్ మూవీతో మంచి సక్సెస్ అందుకున్నాడు కన్నడ యాక్టర్ దీక్షిత్‌శెట్టి. దీక్షిత్‌శెట్టి పుట్టినరోజు (డిసెంబర్ 22) సందర్భంగా మేకర్స్ DQ41 అనౌన్స్‌మెంట్ చేశారు. అయితే ఇందులో దీక్షిత్‌శెట్టి ఎలాంటిపాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్‌లో పెట్టేశారు. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు మేకర్స్. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. బాహుబలి స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. DQ41 షూటింగ్ దశలో ఉంది.

# చిరు - బాబీ సినిమాపై క్రేజీ రూమర్స్.. 'మెగా 158'పై పెరుగుతున్న హైప్



మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా విడుదలకు రెడీ అవుతుండగా, వెంటనే దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమాను 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్స్‌తో పిలుస్తుండగా, 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరు - బాబీ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. అదేంటంటే ఈ సినిమాలో మెగాస్టార్‌తో పాటు మరో స్టార్ హీరో కీలక పాత్రలో కనిపించబోతున్నారనే టాక్. ఇప్పటికే తమిళ స్టార్ హీరో కార్తీ పేరు వినిపించగా, ఆ తర్వాత మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ కూడా ఈ సినిమాలో భాగం అవుతారనే వార్తలు ఊపందుకున్నాయి. లేటెస్ట్ సమాచారం ప్రకారం, మోహన్‌లాల్ ఈ ప్రత్యేక పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది నిజమైతే చిరంజీవి %-% మోహన్‌లాల్ లాంటి ఇద్దరు దిగ్గజ నటులను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు నిజంగా పండుగే అవుతుంది. ఇక కథ విషయానికి వస్తే 'మెగా 158' లో చిరంజీవి తండ్రి పాత్రలో కనిపించబోతున్నారని టాక్. ఆయన కూతురిగా ఓ యంగ్ అప్‌కమింగ్ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ హీరోయిన్ ఎవరన్నదానిపై ప్రస్తుతం ఆసక్తి నెలకొంది. అలాగే బాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. స్టార్ కాస్టింగ్‌తో పాటు టాప్ టెక్నీషియన్స్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నారని సమాచారం. బాబీ ఈసారి తన రెగ్యులర్ టీమ్‌కు భిన్నంగా కొత్త టాలెంట్‌ను రంగంలోకి దింపుతున్నారని తెలుస్తోంది. మాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి ఈ సినిమాకు డీఓపీగా వ్యవహరించనున్నారు. ఇప్పటికే ఆయన 'కురుప్', 'కింగ్ ఆఫ్ కోతా', 'లక్కీ భాస్కర్', 'లోకా: చాప్టర్ 1' వంటి సినిమాలకు పని చేసి ప్రశంసలు అందుకున్నారు. మ్యూజిక్ విషయంలో కూడా రెగ్యులర్ కంపోజర్ కాకుండా, మెగాస్టార్ ఇమేజ్‌కు తగ్గట్టు కొత్త తరహా సౌండ్ ఇచ్చే సంగీత దర్శకుడిని ఎంపిక చేయనున్నారని టాక్. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాను %ఖఎచీ% ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,